APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

| ఏపీ & తెలంగాణ | శనివారం | 24 జనవరి 2026 | సంపుటి : 17 | సంచిక : 139 | పేజీలు : 12 | వెల : 5/- |
|---|---|---|---|---|---|---|




## స్కూళ్లకు బెదిరింపు కాల్స్

2లో

# ఫోన్ ట్యాపింగ్ కేసు ఓ టీవీ సీరియల్!

- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ హాట్ కామెంట్స్
- రెండేళ్లుగా ప్రభుత్వం, సీఎం.. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు
- సిట్ కేసు హాజరుకు ముందు తెలంగాణభవన్‌లో మీడియాతో కేటీఆర్
- పుట్టినమట్టి, అంతరాత్మ సాక్షిగా అక్రమ, అనైతిక పనులకు పాల్పడలేదు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఫోన్ ట్యాపింగ్ కేసు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటెన్షన్ డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు ఏమీ లేదు, అంతా డొల్ల మాత్రమే!
- పిచ్చోడి చేతిలో రాయిలా తెలంగాణలో కొనసాగుతున్న పాలన



**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో సీఎం రేవంత్ రెడ్డి అటెన్షన్ డైవర్షన్ చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సిట్ విచారణకు హాజరయ్యే ముందు తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. నాటి తెలంగాణ ఉద్యమంలో ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గలేదని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరుతో రేవంత్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు రాష్ట్రాభివృద్ధి కోసం పని చేశామని, ఎప్పుడూ తప్పుడు పనులు చేయలేదన్నారు. అధికారంలో ఉన్న నాడు ప్రతిపక్షాలను వేధించలేదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని ధ్వజమెత్తారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న ప్రభుత్వం రెండేళ్లుగా ప్రభుత్వం ముఖ్యమంత్రి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న పరిస్థితి కొనసాగుతోందని కేటీఆర్ ఆరోపించారు. తానుడ్రగ్స్ తీసుకుంటానని ఆరోపణలు చేశారని, హీరోయిన్స్‌తో నాకు లింకులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్లుగా జరుగుతున్న వ్యక్తిత్వ హననానికి బాధ్యులెవరని ప్రశ్నించారు ఆరోపణలు

మిగతా 2వ పేజీలో...



## రాష్ట్రంలో మరో భారీ కుంభకోణం

- కుండబద్దలు కొట్టిన మాజీ మంత్రి హరీష్ రావు
- బొగ్గు కుంభకోణంతోపాటు ఇంకో స్కామ్ బట్టబయలు
- 127 మెగావాట్ల సోలార్ స్కామ్ సైట్ విజిట్‌లో కోట్లు వచ్చేలా టెండర్లు
- అంతటా 3 కోట్లు ఐతే రాష్ట్రంలో అధికంగా రూ.5.04కోట్లకు టెండర్

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ముఖ్యనేత హరీష్ రావు మరోసారి ఆరోపణలు చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సింగరేణి బొగ్గు కుంభకోణంతో పాటు రాష్ట్రంలో ఇంకో స్కామ్ కూడా జరిగిందని ఆరోపించారు. అదే సోలార్ స్కామ్

మిగతా 2వ పేజీలో...



## సమ్మక్కకు కేంద్రం ముడుపు!

- మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం
- రూ.3.70 కోట్ల నిధుల విడుదల
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మంజూరు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిధులు మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు

మిగతా 2వ పేజీలో...

## డబ్ల్యూహెచ్‌వో నుంచి అమెరికా డ్రాప్!

- అగ్రరాజ్యం సంచలన నిర్ణయం
- ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటన
- కొవిడ్ మహమ్మారిని అదుపు చేయలేకపోయిందని ఆరోపణ
- పరిమిత పరిధి మేరకు కలిసి పని చేస్తామని అమెరికా వెల్లడి
- డబ్ల్యూహెచ్‌వోకు చెల్లించాల్సిన బకాయిలపై ద్వంద్వ వైఖరి




2లో

## ప్రజలకు 33 ప్రశ్నలు!

- జనగణనకు కేంద్రం రంగం సిద్ధం
- 33 ప్రశ్నలతో వివరాల సేకరణ
- గెజిట్ విడుదల చేసిన సర్కార్




**న్యూఢిల్లీ- నీలగిరివార్త:**

దేశ వ్యాప్తంగా జనగణనకు రంగం సిద్ధమైంది. రెండు దశల్లో జనగణన చేపట్టాలని ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. జనగణనలోనే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గృహగణన కోసం కేంద్ర హోం శాఖ ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో మోదీ సర్కార్ గెజిట్ విడుదల చేసింది. ఇంటి వివరాలతో పాటు ఇంటర్‌నెట్, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వాడకం, వాహన వినియోగం వంటి వివరాలు కూడా సేకరించాలని ఆదేశించింది. కుటుంబంలో ఎవరెవరు

మిగతా 2వ పేజీలో...

## మంత్రులను, ఎమ్మెల్యేలను తరిమి కొడుతున్నారు

- చెప్పడానికి..చేయడానికి ఏమీలేక విమర్శలు
- ప్రభుత్వంపై మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాసగౌడ్




**హైదరాబాద్- నీలగిరివార్త :**

రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పడానికి, చేయడానికి ఏమీ లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజలు తరిమికొడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్‌లుగా గెలిచారని పేర్కొన్నారు. నేను చనిపోయే పరిస్థితి వచ్చిందంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ముందు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తలేమని డీజీపీ చెప్పాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. డిపార్ట్‌మెంట్ చేసే పనులకు ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. అరాచక శక్తులు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయి బీఆర్ఎస్‌ను బద్నాం చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం

మిగతా 2వ పేజీలో...

## వ్యవసాయం ఓ విజ్ఞానం

- జై కిసాన్‌కు తోడు..జై విజ్ఞాన్..జై అనుసంధాన్
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు
- సూర్యాపేటలో పలు కర్యాక్రమాలకు హాజరు



**సూర్యాపేట- నీలగిరివార్త:**

'వ్యవసాయం ఒక విజ్ఞానమని' ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు.దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని సందర్శించి లబ్దిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్‌నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన

మిగతా 2వ పేజీలో...

## తెలుగు మాట్లాడితేనే ఉద్యోగం!

- నిబంధన రావాలని మాజీ ఉపరాష్ట్రపతి అభిప్రాయం
- విద్య, వైద్యం ప్రభుత్వమే అందించాలని సూచన
- మంగళగిరిలో ఓ ప్రోగ్రాంలో వెంకయ్యనాయుడు



**గుంటూరు- నీలగిరివార్త:**

తెలుగులో మాట్లాడితేనే ప్రభుత్వ ఉద్యోగం అనే ఉత్తర్వులు తీసుకురావాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. అప్పుడే అందరూ మాతృభాషను గౌరవిస్తారని చెప్పారు. ప్రభుత్వం విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నారు. శుక్రవారం మంగళగిరిలో పర్యటించిన ఆయన.. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్‌తో కలిసి ఎన్నారై ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం నూతన భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ తెలుగు భాష కోసం కృషి చేసిన వారిని కొనియాడారు. రామోజీరావు ఈనాడు పత్రిక ద్వారా తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అందుకోసం ఆయన

మిగతా 2వ పేజీలో...

## సిట్ విచారణాధికారం సజ్జన్నార్‌కు లేదు

- ఫోన్ ట్యాపింగ్ సర్వసాధారణం
- అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తాయి
- బిఆర్ఎస్ నేతలను టార్గెట్ చేయడం దారుణం
- బిఆర్ఎస్ నేత, మాజీ ఐపిఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్- నీలగిరివార్త:**

తెలంగాణ ప్రజల భద్రతతో పోలీసు అధికారులు ఆడుకుంటున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తమ పోస్టింగ్‌ల కోసం పోలీసులు వికృత క్రీడలో భాగస్వాములయ్యారని తెలిపారు. హరీశ్‌రావు, కేటీఆర్‌కు సంబంధం లేని శాఖల గురించి పోలీసులు విచారణకు పిలిచారని మండిపడ్డారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. ట్యాపింగ్‌కు సిట్ వేయడమే చట్ట వ్యతిరేకమని అన్నారు. కానీ 380 సాక్షులను విచారించారని మండిపడ్డారు. కానిస్టేబుళ్లు, హోంగార్డులను బలవంతంగా విచారించినట్లు తెలిసిందని అన్నారు. వారి నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ వేశారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌కు పోలీసులకు ఎలాంటి సంబంధం ఉండదన్నారు. ఆ విషయం డీజీపీ, సీపీ సజ్జనార్‌కు కూడా తెలుసన్నారు. ఫోన్ ట్యాపింగ్ పక్రియ గోప్యంగా

మిగతా 2వ పేజీలో...



## మళ్లీ భగ్గుమన్న బంగారం ధరలు

- ఒక్క రోజులోనే ఐదు వేలు పెరిగిన రేటు
- రూ.1.60లక్షలకు చేరుకున్న తులం పసిడి

2లో



## బాసరలో వసంత పంచమి వేడుకలు

- చిన్నారులకు జోరుగా అక్షరాభ్యాసాలు

2లో

## అన్ని వర్గాలకు రుణాలు ఇవ్వాలి

- ప్రైవేట్ వ్యక్తుల జోలికి వెళ్లకుండా చూడాలి
- చిన్నతరహా పరిశ్రమలు, డ్వాక్రాలకు రుణాలు అందాలి
- రుణాల రీ షెడ్యూల్ అవకాశాన్ని వినియోగించుకోవాలి
- ప్రకృతి సేద్యం చేసే వారికి విరివిగా రుణాలు ఇవ్వండి
- బ్యాంకర్ల స్థాయి మీటింగ్‌లో కలెక్టర్లను కూడా ఆహ్వానించాలి
- రాష్ట్రస్థాయి బ్యాంకర్ల మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు




**అమరావతి- నీలగిరివార్త :**

రుణాల రీషెడ్యూల్‌తో రూ.1,108 కోట్ల మేర ఆదా చేయగలిగామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఎంఎస్ఎంఈలు, వివిధ కీలక రంగాలు అభివృద్ధి జరిగేలా బ్యాంకర్ల సహకారం అందించాలని కోరారు. వ్యాపారాల్లో బలహీనవర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అమరావతిలో బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లే వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరముంది. వాటి ప్రోత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది. వైకాపా పాలనలో వ్యవస్థలు గాడి తప్పి ప్రభుత్వానికి క్రెడిబులిటీ పోయింది. పెద్ద ఎత్తున వడ్డీలకు అప్పులు తెచ్చారు. క్రెడిబులిటీ ఉంటే తక్కువ వడ్డీలకు రుణాల తీసుకురావొచ్చు. రాష్ట్రంలో 2 లక్షల కోట్ల మేర రుణాలను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశామని అన్నారు. ఇప్పటి వరకు రూ.49వేలకోట్లు రీషెడ్యూల్ చేశాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం అందాలి. ఇకపై బ్యాంకర్ల సమావేశానికి జిల్లా కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని

మిగతా 2వ పేజీలో...

నీలగిరి వార్త
శనివారం
24 జనవరి 2026

# అమెరికా మరో సంచలన నిర్ణయం

## డబ్ల్యూహెచ్‌వోనుంచి వైదులుగుతున్నట్లు ప్రకటన




**వాషింగ్టన్:** అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అనేక విషయాల్లో దూకుడుగా వ్యవహరిస్తున్న ట్రంప్ సర్కార్ ఇప్పుడు ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌వోనుంచి అధికారికంగా వైదొలిగింది. రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలు సందర్భాల్లో ఆ సంస్థ నుంచి వైదొలుగుతామని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా అగ్రరాజ్యం తన నిర్ణయాన్ని ప్రకటించడం గమనార్హం. కొవిడ్ మహమ్మారిని అదుపు చేయడంలో, సంస్కరణలను అమలుచేయడంలో డబ్ల్యూహెచ్‌వో విఫలమైందని అమెరికా ఆరోగ్య, మానవ సేవల విభాగం తెలిపింది. ఇకపై డబ్ల్యూహెచ్‌వోకు అమెరికా నుంచి వచ్చే అన్నిరకాల నిధులు నిలిపివేస్తున్నామని.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాని అన్ని కార్యాలయాల నుంచి యూఎస్ సిబ్బందిని వెనక్కి పిలిపించినట్లు వెల్లడించింది. ఈ సంస్థకు సంబంధించిన సాంకేతిక కమిటీలు, వర్కింగ్ గ్రూపుల నుంచి కూడా తప్పుకుంటున్నట్లు తెలిపింది. అయితే ఇకనుంచి పరిమిత పరిధి మేరకు డబ్ల్యూహెచ్‌వోతో కలిసి పనిచేయనున్నట్లు యూఎస్ ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. అయితే డబ్ల్యూహెచ్‌వో నుంచి అగ్రరాజ్యం వైదొలిగే సమయానికి అమెరికా దానికి 260 మిలియన్ డాలర్ల (రూ.2,382 కోట్లు) బకాయిలను చెల్లించాల్సి ఉందని బ్లూమ్‌బెర్గ్ నివేదికలు వెల్లడించాయి. ఈ విషయంపై డబ్ల్యూహెచ్‌వో అధికారులు మాట్లాడుతూ.. సంస్థ నుంచి తప్పుకుంటున్నట్లు అమెరికా వెల్లడించగానే సరిపోదని.. సంస్థకు బకాయిపడిన 260 మిలియన్ డాలర్లను చెల్లించేవరకు డబ్ల్యూహెచ్‌వో నుంచి యూఎస్ ఉపసంహరణ పూర్తి కాదన్నారు. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెల్లించాల్సిన బకాయిలపై అమెరికా అధికారిక వర్గాలు స్పందిస్తూ.. సంస్థ నుంచి వైదొలగడానికి ముందు బకాయిలను పూర్తిగా చెల్లించాలనే చట్టబద్ధమైన నియమమేమీ లేదన్నారు. దీంతో ఇక్కడ ఘర్షణ తప్పేట్లు లేదు.

# మరోమారు ఔదార్యం చాటుకున్న కెసిఆర్

## మెడిసిన్ చదువుకోవడానికి విద్యార్థికి సాయం



**గజ్వేల్- నీలగిరివార్త:** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మరోసారి ఔదార్యాన్ని చాటారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు, ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుసుమ జగదీశ్ కుటుంబానికి కేసీఆర్ అండగా నిలిచారు. పార్టీలో మొదటి నుంచి క్రియాశీలకంగా వ్యవహరించిన కుసుమ జగదీశ్ రెండేళ్ల క్రితం అనారోగ్యంతో కన్నుమూశారు. జగదీశ్ కుమార్తె సుకీర్తి మెడిసిన్ చదవడానికి ప్రయత్నిస్తున్న విషయం గురించి కేసీఆర్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్నారు. ఆమె మెడిసిన్ చదవడానికి అవసరమైన ఫీజు చెక్కును శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో సుకీర్తికి అందజేశారు. మంచిగా చదువుకోవాలని, ఆమె కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని సుకీర్తిని ఆశీర్వదించారు. సుకీర్తితో పాటు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ , మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ములుగు బీఆర్ఎస్ శ్రేణులు కేసీఆర్‌ను కలిశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ కార్యకర్తల పట్ల చూపే ఆదరణకు ఈ సంఘటన ఒక నిదర్శనమని ఆ పార్టీ నేతలు తెలిపారు. కుసుమ జగదీశ్ కుటుంబానికి అధినేత అందించిన ఈ ఆర్థిక సహాయం ఆ కుటుంబంలో కొత్త వెలుగును నింపిందని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.

# మళ్లీ భగ్గుమన్న బంగారం ధరలు

## ఒక్కరోజులోనే ఐదవేలు పెరిగిన రేటు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త:** తగ్గినట్లే తగ్గిన బంగారం ధర మళ్లీ పెరిగింది. రోజురోజుకూ కొత్త గరిష్టాలకు ధరలు ఎగబాకుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో బంగారం ధర ఔన్సు 5 వేల డాలర్లకు చేరువైంది. ప్రస్తుతం 4,945 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగా బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి పసిడి రూ.1,59,954 పలుకుతోంది. గురువారంతో పోలిస్తే ఒక్క రోజులోనే పసిడి రూ.5వేలు పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1.41 లక్షలుగా ఉంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ఔన్సు 98 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.3.25 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# గణతంత్ర దినోత్సవ వేళ బాంబు బెదిరింపులు

## యూపి, గుజరాత్‌లో స్కూళ్లకు బెదిరింపు కాల్స్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త:** గణతంత్ర దినోత్సవానికి ముందు దేశ వ్యాప్తంగా భద్రతా దళాలు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఉత్తర్ ప్రదేశ్ నొయిడా లోని శివనాడార్ పాఠశాల సహా గుజరాత్ అహ్మదాబాద్‌లోని సెయింట్ కబీర్, సెయింట్ జేవియార్ పాఠశాలలకు బాంబు బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చాయి. ఈ విషయమై వెంటనే అప్రమత్తమైన అధికారులు.. ముమ్మర తనిఖీలు చేపట్టారు. పాఠశాల నిర్వాహకులు, తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో పాటు సెలవు ప్రకటించి విద్యార్థులను ఇంటికి పంపించారు. పాఠశాలల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లు క్షుణ్ణంగా గాలింపు చర్యలు చేపట్టాయి. అయితే ప్రాథమిక తనిఖీల అనంతరం ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు తెలిపారు.

# బాసరలో వసంతపంచమి వేడుకలు

## చిన్నారులకు జోరుగా అక్షరాభ్యాసాలు

**నిర్మల్- నీలగిరివార్త:** బాసర జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎండోమెంట్ ప్రత్యేక కమిషనర్ శైలజారామయ్యర్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆమెతో పాటు జిల్లా కలెక్టర్ తదితరులు ఆలయానికి చేరకుని వసంతపంచమి ఉత్సవాల్లో పాల్గొన్నారు. బిజెపి పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు. ఉదయం ఆలయం చేరుకున్న శైజలారామయ్యర్‌కు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. శ్రీ జ్ఞాన సరస్వతీదేవిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయంలో రద్దీ నెలకొంది. క్యూలైన్లలో బారులు తీరారు. చిన్నారులకు అక్షరాభ్యాసం కోసం పెద్ద ఎత్తున తల్లిదండ్రులు కూడా తరలివచ్చారు. అమ్మవారి సన్నిధిలో చిన్నారులతో అర్చకులు అక్షరాభ్యాసం చేయించారు.

# మంత్రులను, ఎమ్మెల్యేలను తరిమి కొడుతున్నారు

మొదటిపేజీ తరువాయి..

లేదని విమర్శించారు. హామీలు అమలు చేయలేక.. పోలీసులతోనే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని తెలిపారు. పోలీసులతోనే నామినేషన్లు వేయిస్తున్నారని పేర్కొ?న్నారు. జడ్చర్లలో కాంగ్రెస్ నాయకుడు ఎస్సై గల్లా పట్టుకున్నాడని తెలిపారు. పోలీసులను కొడుతుంటే ప్రజాస్వామ్యం ఎక్కడుందని ప్రశ్నించారు. నిజాయితీగా పనిచేసే పోలీసులను లూప్‌లైన్‌లో పెడుతున్నారని అన్నారు. జీవితాలు త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇప్పుడు తెలంగాణ ద్రోహులు ఆ వ్యవస్థలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు.

# తళుకులీనుతున్న మేడారం

## నిరంతర విద్యుత్ సౌకర్యం ఏర్పాటు.. ప్రత్యేక ఫీడర్ ఏర్పటుతో పర్యవేక్షణ



**ములుగు - నీలగిరివార్త:** నిరంతర విద్యుత్ కాంతులతో మేడారం తళుకులీనుతోంది. ప్రత్యేక ఏర్పాట్లతో రెప్పపాటు విద్యుత పోకుండా చర్యలు తీసుకున్నారు. మేడారం జాతరలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ అందించేందుకు రూ.5కోట్ల నిధులతో ఎన్పీడీసీఎల్ యాజమాన్యం ఏర్పాట్లు పూర్తిచేసింది. ఈనెల 28నుంచి మేడారం జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో జాతర పరసరాల్లో ఎటు చూసినా విద్యుత్ కాంతులు జిగేల్ అంటున్నాయి. జాతరను సక్సెస్ చేసేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి ఐదు రోజులు నిర్విరామంగా విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నాయి. విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే సత్వరమే పునరుద్ధరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. జాతర పరిసరాల్లో ఎలాంటి అంతరాయలు లేకుండా ముందస్తుగా నివారించడంతోపాటు అనుకోకుండా అంతరాయం ఏర్పడితే సత్వరమే పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు 50 బృందాలను సిద్ధం చేశారు. కాగా, కొత్తగా ఏర్పాటు చేసిన నార్లాపూర్ సబ్‌స్టేషన్ నుంచి పార్కింగ్ కేంద్రాలకు, పరిసర ప్రాంతాల్లోని దుకాణాలకు, గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశారు.జాతర పరిధిలో 193 ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయగా, కొత్తగా నార్లాపూర్‌లో రూ.2.50 కోట్లతో 33/11కేవీ సబ్‌స్టేషన్‌ను నిర్మించారు. వీటి నిరన్ చేసేందుకు ఆపరేషన్, ప్రాజెక్టు డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఇద్దరు సీజీఎంలు, ఏడుగురు డీఈలు, 20 మంది ఏడీఈలు, 150మంది ఇంజనీర్లు, మెంటెనెన్స్ సిబ్బంది కలిపి 350 మంది వరకు విధుల్లో నిమగ్నం కాబోతున్నట్లు ఎన్పీడీసీఎల్ యాజమాన్యం వెల్లడించింది. నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లకు ఒక బృందం చొప్పున పర్యవేక్షించనుంది. 33 కేవీ లైన్స్ పర్యవేక్షణకు తాడ్వాయి, పస్రా, గోవిందరావుపేట, చెల్పూర్, ఏటూరునాగారం, కమలాపూర్, ములుగు సబ్‌స్టేషన్‌ల పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని, ఇవే ప్రాంతాల్లోని ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్‌ల వద్ద విద్యుత్ సరఫరా పర్యవేక్షించేందుకు 20 మంది ఇంజనీర్లు, ఆపరేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. అత్యవసర పనుల కోసం సామగ్రిని తరలించేందుకు 30 వాహనాలను కేటాయించారు. విద్యుత్ వోల్టేజీ, ఫీడర్ లోడ్, అంతరాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు హనుమకొండలోని ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్కాడా ద్వారా పర్యవేక్షించనున్నారు. దీనికోసం ఇప్పటికే మేడారంలోని రెండు 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లలో రియల్ టైం ఫీడర్ మేనేజింగ్ సిస్టంను ఏర్పాటు చేశారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, వ్యాపారులు విద్యుత్ వైర్లకు కొక్కిలు వేయకుండా మేడారం, సమ్మక్క, సారక్క సబ్‌స్టేషన్ల పరిధిలో 26 కిలోమీటర్ల మేర 11కేవీ లైన్స్, 15 కిలోమీటర్ల మేర 33కేవీ లైన్స్‌కు ఓపెన్ కండక్టర్ స్థానంలో కవర్డ్ కండక్టర్‌లు ఏర్పాటు చేశారు. ఃద్యుత్ ప్రమాదాల నిరోధానికి ఎల్‌టీ లైన్‌ల మధ్య స్పేసర్స్ ఏర్పాటు చేశారు. మేడారం, నార్లాపూర్, కొత్తూర్‌లోని సబ్‌స్టేషన్‌లను పస్రా 132/33 కేవీ సబ్‌స్టేషన్‌కు అనుసంధానం చేశారు. ప్రత్యామ్నాయం కోసం ములుగు 132/33 కేవీ సబ్‌స్టేషన్, కమలాపూర్ ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా పొందేలా ఏర్పాట్లు చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు ఓ టీవీ సీరియల్!

మొదటిపేజీ తరువాయి..

చేస్తారు, ఆ తర్వాత అందులో నిజం లేదంటారని అన్నారు. మాకు బురద అంటించేందుకు విచారణ పేరిట వేధిస్తున్నారని, రాజకీయ నేతలంతా దొంగలు అనుకునేలా చేశారని ప్రభుత్వాన్ని విమర్శించారు. సింగరేణిలో కుంభకోణాన్ని హరీశ్ రావు బయట పెట్టగానే ఆయనకు నోటీసులు ఇచ్చారని అన్నారు. విచారణలో భాగంగా హరీశ్ సంధించిన ప్రశ్నలకు సిట్ సమాధానం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.ఫోన్ ట్యాపింగ్ విచారణ మనసు-మమత సీరియల్? లా మారిందని సెటైర్లు వేశారు. పుట్టిన మట్టి సాక్షిగా అంతరాత్మ సాక్షిగా తాను ఎప్పుడూ అక్రమ, అనైతిక పనులకు పాల్పడలేదని అన్నారు. ప్రభుత్వంలోని దోపిడీని బయటపెడితే మమ్మల్ని వేధిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసు అంతా డొల్ల

ఫోన్ ట్యాపింగ్ కేసుతో తమకుఎలాంటి సంబంధం లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇవాళ తెలంగాణ భవన్?లో ప్రెస్?మీట్? లో మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీ లేదు,అంతా డొల్ల అని కామెంట్ చేశారు. విచారణకు పదిసార్లు పిలిచినా హాజరవుతానని, ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతానన్నారు. చట్టంపై తమకు పూర్తి నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. విచారణ పేరుతో రేవంత్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి స్వయంగా తన సొంత మంత్రుల ఫోన్లను కూడా ట్యాప్ చేస్తున్నారని ఆరోపించారు. ఒకప్పుడు రూ.50 లక్షలతో నోటుకు ఓటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ ఇవాళ సీఎం కావడమే రాష్ట్ర దౌర్భాగ్యమని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు అమలుకు నోచుకోలేదని మండిపడ్డారు. సింగరేణి బొగ్గు టెండర్లలో జరుగుతున్న అవినీతి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ ఫోన్ ట్యాపింగ్ డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను నయవంచన చేసిన సీఎంను వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడతామని, ఆ పార్టీని బొంద పెట్టే వరకు విశ్రమించబోమని కేటీఆర్ అన్నారు.

# సమ్మక్కకు కేంద్రం ముడుపు!

మొదటిపేజీ తరువాయి..

దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిరిజన సర్క్యూట్' పథకం కింద ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో సుమారు రూ.80 కోట్ల వ్యయంతో ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కల్పించారు. రోడ్లు, వసతి సౌకర్యాలు, పర్యాటక సమాచార కేంద్రాలు, ఇతర సదుపాయాలు కల్పించడంతో ఈ ప్రాంతాలకు పర్యాటక ఆకర్షణ మరింత పెరిగింది. సమ్మక్క - సారలమ్మల జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి జాతరతో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా సహకారం అందించడం గిరిజన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.140 కోట్లను వెచ్చిస్తోంది. రామప్ప ఆలయం, మేడారం జాతర, పరిసర అటవీ ప్రాంతాలు అన్నింటినీ కలిపి తెలంగాణ గిరిజన, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమ్మవార్లకు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తుల రవాణా సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ జాతర జరిగే నాలుగు రోజుల పాటు 30 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్ల ద్వారా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి భక్తులు సులభంగా మేడారం చేరుకునేలా ఏర్పాటు చేశారు.

# అన్ని వర్గాలకు రుణాలు ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి..

చంద్రబాబు సూచించారు. ఈ సమావేశంలో అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. వివిధ రంగాలకు ఇచ్చే రుణాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదన్నారు. వ్యవసాయం సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలని.. బ్యాంకర్లు ఆ దిశగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు.

# వ్యవసాయం ఓ విజ్ఞానం

మొదటిపేజీ తరువాయి..

చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. 'వ్యవసాయం ఒక విజ్ఞానమని', ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు.

# సిట్ విచారణాధికారం సజ్జన్నార్‌కు లేదు

మొదటిపేజీ తరువాయి..

జరుగుతుందని తెలిపారు. హోంమంత్రి, సీనియర్ ఐపీఎస్‌లకు కూడా ఎస్ఐబీ ఎక్కడ ఉంటుందో తెలియదని అన్నారు. ఫలానా విధంగా సమాచారం సేకరించినట్లు ప్రధాని, ముఖ్యమంత్రికి కూడా చెప్పరని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు సజ్జనార్ విచారణ ఎదుర్కొంటున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆ రోజు నోటుకు ఓటు కేసులో సజ్జనార్ ఫోన్ ట్యాపింగ్ చేశాడని కేసులు పెట్టారని అన్నారు. ఇప్పుడు అదే సజ్జనార్ ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ చేస్తా అంటున్నాడని అన్నారు. రాజకీయ నాయకులను వేధించడానికి ఏర్పాటు చేసిన సిట్‌కు సజ్జనార్ చీఫ్‌గా ఉన్నాడని తెలిపారు. సజ్జనార్ సిట్‌ను లీడ్ చేసి, ట్యాపింగ్ వ్యవహారాన్ని విచారించే నైతిక అర్హత లేదన్నారు. రూ.50లక్షలతో దొరికినప్పుడు సీఐడీ డీసీపీగా కూడా సజ్జనార్ ఉన్నారని.. ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి ఉన్నాడన్నారు. ఆనాడు సజ్జనార్, ఇంకా కొంతమంది అధికారులు తమ ఫోన్లు ట్యాప్ చేశారని ఏపీలో కేసులు ఉన్నాయని తెలిపారు. ఏ అర్హతతో ట్యాపింగ్ విచారణ చేస్తున్నారో చెప్పాలని సజ్జనార్‌ను డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీశ్‌రావుపై పెట్టిన కేసు చెల్లదని సుప్రీంకోర్టు చెప్పిందని తెలిపారు. అయినప్పటికీ ఆయన్ను సిట్ విచారణకు పిలిచిందని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ తప్పు కాదని రేవంత్ రెడ్డినే గతంలో చెప్పాడు అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దేశ రక్షణ కోసం పోలీసులు చేస్తారు. ఫోన్ ట్యాప్ చేయడం నేరం కాదని.. దేశ రక్షణ కోసం ట్యాపింగ్ చేయవచ్చని నాడు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ చెప్పిన వీడియోని చూపించారు.

# ప్రజలకు 33 ప్రశ్నలు!

మొదటిపేజీ తరువాయి..

ఏయే పని చేస్తున్నారో స్పష్టమైన వివరాలు సేకరించాల్సిదే కేంద్రం తేల్చి చెప్పింది. ఏ విధమైన మరుగుదొడ్డి ఉందో రికార్డుల్లో స్పష్టంగా చెప్పాలని గణన అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్నానాల కోసం ఏ తరహా బాత్‌రూం ఉందో వివరాల్లో పొందుపరచాలని తెలపాలని వెల్లడించింది. వంట కోసం వాడుతున్న గ్యాస్ కనెక్షన్ వివరాలను కూడా అధికారులు సేకరించనున్నారు. ఇంటి యజమాని ఎస్సీ, ఎస్టీ, ఇతర ఏ వర్గానికి చెందిన వారో అనే వివరాలు తప్పక నమోదు చేయాల్సి ఉంటుంది.

# రాష్ట్రంలో మరో భారీ కుంభకోణం

మొదటిపేజీ తరువాయి..

అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. 127 మెగావాట్ల సోలార్ స్కామ్ జరిగిందని అన్నారు. సోలార్ ప్లాంట్స్‌కి కూడా సైట్ విజిట్ నిబంధన పెట్టారు. రూ.200 నుంచి రూ.250 కోట్లు వచ్చేలా టెండర్లు కట్టబెట్టారు. సోలార్ ప్లాంట్ కోసం దేశమంతా రూ.3 కోట్ల టెండర్ అయితే.. మన రాష్ట్రంలో మాత్రం రూ.5 కోట్ల 4 లక్షలకు టెండర్ ఇచ్చిందని హరీష్ రావు మండిపడ్డారు.

### మీడియా ఛానళ్ళు లీక్ వార్తలు ఆపాలి : హరీశ్ రావు స్వీట్ వార్నింగ్

మీడియా ఛానళ్ళు అడ్డగోలుగా రాస్తున్న లీక్ వార్తలు ఆపాలి. మీకు లోపల జరుగుతున్న విచారణ గురించి ఎవరు లీక్ ఇస్తున్నారు?. లోపల జరగని దాన్ని నిజం అన్నట్లు బ్రేకింగ్ న్యూస్ వేస్తున్నారు. లీకులు ప్రచారం చేస్తున్న వాళ్ళు కూడా ఆలోచించుకోవాలి. మొన్న నేను విచారణకు పోయినప్పుడు అన్నీ అబద్ధాలు ప్రచారం చేశారు. మాకు మీడియాతో మంచిగా ఉండటం అలవాటు. మీడియా సంస్థల మీద పరువు నష్టం వేయలేక కాదు. మీడియాతో మంచి రిలేషన్ మైంటైన్ చేయాలి అనుకుంటున్నాం కాబట్టి లీకుల ప్రచారంలో ఆలోచించుకోవాలి అని రిక్వెస్ట్ చేస్తున్నాం హరీష్ రావు మీడియాకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు.

# తెలుగు మాట్లాడితేనే ఉద్యోగం!

మొదటిపేజీ తరువాయి..

రెండు నిఘంటువులను రూపొందించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో సాంకేతిక విద్యను మాతృభాషలో అందిస్తారని చెప్పారు. అంతేకాదు వైద్యులు రోగులతో ఆప్యాయంగా మాట్లాడాల న్నారు. వారికి సమయం కేటాయించి అవసరమైతేనే స్కానింగ్, ఇతర పరీక్షలు చేయాలని సూచించారు. తన తల్లి కోరిక మేరకు తాను న్యాయవాది అయినట్లు ఈ సందర్భంగా చెప్పా రు. పీపీపీ విధానంలో ఎలాంటి తప్పులు లేవ ని,. ఇది చాలా మంచి పద్ధతి అని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. ఇందులో ఎలాంటి లోపాలు లేవన్నారు. ప్రైవేటు వైద్య కళాశాలలు వస్తేనే ఎక్కువ మంది వైద్యులు అందుబాటులోకి వస్తారని చెప్పారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

శనివారం
24.01.2026




# తెలంగాణ తనాన్ని కాపాడుకుందాం




- టియుడబ్లుజె అధ్యక్షుడు అల్లం నారాయణ
- టీజేఫ్ స్పూర్తితో నాటి ఉద్యమ పోరాటానికి సిద్ధపడుదాం...
తెలంగాణ జర్నలిస్టులకు, అల్లం నారాయణ పిలుపు..
తెలంగాణ మనది.... హైదరాబాద్ మనది... చైతన్యం తో ఉందాం..
- హైదరాబాద్ ను యూ టీ చేసే కుట్రలను తిప్పికొడుదాం..
- నాటి టీజేఫ్ ఉద్యమ స్పూర్తి నీ ప్రదర్శిద్దాం...- తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడుకుందాం... తెలంగాణ గడ్డమీద ఆంధ్రా పార్టీల పెత్తనం సాగనివ్వం - చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు ఇక్కడ ఏం పని? ...

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

తెలంగాణ తనాన్ని కాపాడుకుంటామని, పదేళ్ల కిందట పోరాడి సాధించుకున్న తెలంగాణను మళ్లీ వెనక్కి పోనివ్వబోమని, మన అస్థిత్వాన్ని, సంస్కృతిని కాపాడు కోవ డానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ అధ్య క్షుడు, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, అల్లం నారాయణ పిలుపునిచ్చారు.సంఘం నియో జకవర్గ నూతన కమిటీ ఆవిర్భావ సంద ర్భంగా..శుక్రవారం కుత్బుల్లాపూర్ లో నిర్వహించిన సభలో వారు మాట్లా డారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతు హైదరాబాద్ మనదని, తెలంగాణ మనదని స్పష్టం చేస్తూ.. ఇక్కడ మళ్లీ ఆంధ్రా నాయకుల చక్రాలు తిప్పడం సాగదని ఆయన హెచ్చరించారు.హైదరాబాద్ ను యూ టీ చేసే కుట్రలను తిప్పికొడదాం.. అన్నారు. నాటి తెలంగాణ జర్నలిస్టుల ఫోరం (ꞁజీఫ్) ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రదర్శించా ల్సిన సమయం వచ్చిందని అల్లం నారాయణ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.“ ఆంధ్రా పార్టీలకు తెలంగాణలో యేం పని? చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ వంటి నాయకులకు తెలంగాణలో ఏం పని ? తెలంగాణ కు తనదైన సినీ ప్రపంచం, సంస్కృతి ఉన్నాయి, మాపై మీ ఆధిపత్యాన్ని రుద్దడమేమిటి? మేమేమైనా లేనోళ్లమా? లేకిడోళ్ళమా ?“అని మండి పడ్డారు.తెలంగాణ జర్నలిస్టులము తెలం గాణను ఎనుకకు పోనియం.చంద్రబాబు తో మాకేంపని ? ఆంధ్రా సినిమా హీరో లతో తెలంగాణ కు ఏం పని?పదేండ్లు గడిసిపోయాయి..ఇంకా ఇక్కడ మీకెంపని? అని ప్రశ్నించారు.తెలంగాణ సమాజం చైతన్యవంతమైనదని, ఇక్కడి వనరులపై, సంప్రదాయాలపై ఇతరుల ఆధిపత్యాన్ని సహించే ప్రసక్తే లేదని మరోసారి స్పష్టం చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టు లందరూ ఐక్యంగా ఉండి కుట్రలను తిప్పి కొట్టాలని కోరారు.తెలంగాణ వనరుల దోపిడీపై అప్రమత్తం: చంటి క్రాంతి కిరణ్.మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, తెలంగాణ స్వభావాన్ని కోల్పోతే మన ఉనికికే ప్రమాదమని ఆందో ళన వ్యక్తం చేశారు. గతంలో పార్టీలన్నీ విడిపోయి ఉన్నా, తెలంగాణ కోసం అందరినీ ఏకం చేసిన ఘనత తెలంగాణ జర్నలిస్టు ఉద్యమానికి ఉందని గుర్తు చేశారు.“తెలంగాణ వనరులను దోచుకున్న వారిని హీరోలుగా పొగడడం, ఎన్టీఆర్ వంటి వారిని ఇక్కడ కీర్తించడం భవిష్య త్తులో పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. దీనిని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి.“ అని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. తెలంగాణ జర్నలిస్టుల ప్రయోజనాలకోసం సంఘం పాటుపడుతుంది..... ꞁఖఔజీ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి సాధించుకున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ కృషి కొనసాగుతూనే ఉంటుందని, దేశంలో మరెక్కడా లేని విధంగా సంక్షేమ నిధిని ఏర్పాటు చేసు కొని, అక్రెడిషన్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించు కుని తెలంగాణ జర్నలిస్టుల హక్కులకోసం పోరాడుతున్న ఏకైక సంఘం అల్లం నారాయణ అధ్యక్షుడుగా వున్న ꞁఖఔజీ నేనని స్పష్టం చేశారు.తెలంగాణ స్వరాష్ట్రం కోసం దశాబ్దాలపాటు సాగిన ఉద్యమాల్లో తెలంగాణ జర్నలిస్టులది కీలక భూమిక అని ꞁఖఔజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేశ్ హజారి అన్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే నినాదం తో, ఉద్యమ శక్తులను సమన్వయ పరిచి వారిని ఒక్కతాటి మీదికి తెచ్చి, రాష్ట్రాన్ని సాధించి తిరిగి పదేండ్ల స్వయం పాలనలో ప్రగతి పథంలో పునర్నిర్మాణం చేసుకోవడంలో తెలంగాణ జర్నలిస్టులది స్ఫూర్తివంతమైన పాత్ర అని హజారి అన్నారు. కానీ నేడు తెలంగాణ రాష్ట్రంలో, మన అస్థిత్వాన్ని ఆగం చేసే నాటి ఉమ్మడి రాష్ట్ర పరిస్థితులు దాపురించాయని,తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ స్వయంపాలనను దెబ్బతి నకుండా చూసుకోవలసిన సందర్భంలో చైతన్యాన్ని ప్రదర్శించాలని హజారి పిలుపు నిచ్చారు.



**జర్నలిస్టుల సొంత ఇంటి కల సాకారానికి కృషి.....కొలను హన్మంత్ రెడ్డి**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ జర్నలిస్టు లకు సొంత ఇంటి కల సాకారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలను హనుమంత రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కిషోర్ రెడ్డి లు స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి జర్నలిస్టకు ఇందిరమ్మ పథకం కింద నిధులు మంజూరు చేసి ఇళ్లను నిర్మిస్తా మన్నారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేస్తామని వారు ప్రకటి ంచారు.తెలంగాణ చైతన్యాన్ని రగిలిం చేలా, మన కలలను, సంప్రదాయాలను కాపాడుకోవడానికి ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నేతలు పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శి కార్యవర్గానికి రాష్ట్ర కమిటీ నేతలు అభినందనలు తెలిపారు. వారిని శాలువాలు మూమెంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి యోగానందం, ꞁవఎఐబ అధ్యక్ష కార్యదర్శులు విష్ణువర్ధన్ రెడ్డి, రమణకుమార్, సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, తిరుపతి నాయక్, రంగు వెంకటేష్ గౌడ్, శివాజీ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోలా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొలిపాక వెంకట్ తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతన కమిటీకి గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన కృష్ణారెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి,కోశాధికారి బాబు లు ప్రమాణ స్వీకారం చేశారు.

## విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేసిన మొహీద్ పటేల్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 23**

నారాయణఖేడ్ జెడ్పీజీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో, సాలారే మిల్లత్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సహకారంతో ఉర్దూ మీడియం 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు న్యాయవాది మొహీద్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. విద్యే భవిష్యత్తుకు పునాది అని పేర్కొంటూ, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ హన్మయ్య, ఉపాధ్యాయులు సయ్యద్ అబ్దుల్ మన్నాన్, మొహమ్మద్ పాషా మియా, ఎం.ఏ. ఫహీమ్, సిరాజుద్దీన్, సమ్రీన్ సుల్తానా, అస్రా బేగం, ఇమ్రాన్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంఐఎం నాయకులు ఎం.ఏ. జబ్బార్, షేక్ అంజద్, చాంద్‌పాషా, మజార్ సాజిద్, మోహ్సిన్, మొయిజ్ ఖాన్, షరీఫ్ ఖురేషీ, అబ్దుల్లా ఉస్మాన్ ఇమ్రాన్, అహద్ తదితరులు మరియు 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.




## రహదారి భద్రత వారోత్సవాలలో జడ్.పి.హెచ్.ఎస్ నారాయణఖేడ్ కు అవార్డుల పంట

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 23 :**

నారాయణఖేడ్ డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రహదారి భద్రత వారోత్సవాలలో పలు విభాగాలలో నారాయణఖేడ్ జడ్పిహెచ్ఎస్ పాఠశాల అద్భుతమైన ప్రదర్శనను కనబరిచింది . పోటీలలో భాగంగా వ్యాసరచన పోటీల్లో వైష్ణవి, ప్రహేలిక పోటీలలో నవ్య శ్రీ , శ్రీశైలం, ముగ్గుల పోటీల్లో స్వప్న, ఐశ్వర్య, చిత్రకళ పోటీలలో సాయి చరణ్ బహుమతులను ఎమ్మెల్యే సంజీవరెడ్డి, సబ్ కలెక్టర్ ఉమా హారతి , జిల్లా అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు , డీఎస్పీ వెంకటరెడ్డి తదితరుల కరకములచే అందుకున్నారు. అదేవిధంగా కార్యక్రమం ప్రారంభంలో ఏకదంతాయ నృత్య ప్రదర్శనను అద్భుతంగా ప్రదర్శించిన సహస్ర బృందానికి అతిథులు, పాఠశాల హెచ్ఎం కిషోర్, ఉపాధ్యాయులు రాజశేఖర్ చంద్రశేఖర్ ఆచార్య అభినందనలు తెలిపారు .




## ఘనంగా సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 23 :**

ప్రముఖ సామాజిక సేవకర్త ఇండియన్ నేషనల్ హ్యూమన్ రేట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి ఓం ప్రకాష్ గారి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ 129 జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది డాక్టర్ ఓం ప్రకాష్ గారు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ స్వతంత్ర ఉద్యమంలో దేశానికి ఎనలేని సేవలు అందించారు తెలిపారు యువత సుభాష్ చంద్రబోస్ గారిని ఆదర్శంగా తీసుకోవాలని దేశభక్తి కలిగి ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో యువకులు బోయిని శ్రీనివాస్ ,సురేష్ గౌడ్, పండరి రావు పాటిల్, అశోక్ రెడ్డి, శివ కుమార్, పండరి రెడ్డి, వంశి రెడ్డి, గోపి రాజ్, బాల్గొండ,అనిల్ కుమార్, అంబాదాస్ తదితరులు పాల్గొన్నారు.



## మరణించిన తేదీ అంటూ లేని మహానుభావుడు సుభాష్ చంద్రబోస్

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ):కుత్బుల్లాపూర్:**

భారతదేశ స్వతంత్ర పోరాట వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలోని కార్యాలయం ఎదురుగా నేడు వారి చిత్రపటానికి నివాళులు అర్పిం చడం జరిగింది.ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశము నుండి బ్రిటి షర్లను పారద్రోలలంటే ప్రజలకు సైనిక శిక్షణ అవసరమని వారికోసం ఆజాద్ హింద్ ఫౌండేషన్‌లి ని స్థాపించి వేలాది మందికి శిక్షణ నిచ్చి ప్రజలను చైతన్య పరిచిన మొట్టమొదటి నాయకుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. జాతీయ కాంగ్రెస్ కి అధ్యక్షుడైనప్పటికీ గాంధీజీ విధానాలతో వ్యతిరేకిస్తూ, ఈ దేశంలో సోషలిస్టు వ్యవస్థను ఏర్పరచాలని దానికి ఇతర దేశాల మద్దతు కూడా తీసుకోవాలని చెప్పి దేశ స్వాతంత్రోద్యమంలో వివిధ దేశాల నుండి మద్దతు సంపాదించారని అన్నారు. ముఖ్యంగా యువకులు కేవలం చదువుకోవడమే కాకుండా దాన్ని సమా జానికి ఉపయోగించాలనితద్వారా సమా జంలో శాంతి నెల కోల్పోవచ్చని ఆనాడే యువకులకు దిశా నిర్దేశం చేశారని, మీరు నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వాతంత్రాన్ని తెచ్చి పెడతాలి అని నినాదం ఇచ్చి ప్రజలను చైతన్యపరిచినటువంటి గొప్ప వ్యక్తి అందరితో నేతాజీగా పిలవ బడిన మహానాయకుడు సుభాష్ చంద్ర బోస్ రని అన్నారు.వారి స్పూర్తితో తర్వాతి తరాలు తమ వారసులకు సుభాష్ చంద్ర బోస్ అని పేరు పెట్టడం ఒక సుభాష్ చంద్రబోస్ గారికి దక్కుతుందని, నేడు అదే స్పూర్తితో యువకులు పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి మండల కార్య దర్శి కే స్వామి అధ్యక్షత వహించగా సహాయ కార్యదర్శిలు రాములు , హరినాథ్ రావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ సిపిఐ నాయకులు దుర్గయ్య, కె వెంకటేష్, రవి, సామెల్, యాదగిరి, శ్రీని వాస్ చారి,నారాయణ మేస్త్రి, యువజన నాయకులు కీర్తి, వంశీ,సుంకిరెడ్డి, నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.




# దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో

- శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమం

**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి జనవరి 23);**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం రోజున దేవాదాయ శాఖ పరిశీలకులు శ్రీ జి సంజీవరెడ్డి గారి ఆధ్వర్యంలో హుండీ విప్పి లెక్కించగా నోట్స్ రూ: 24,74,476/- నాణెములు రూ:2,03,705/- మొత్తము రూపాయలు 26,78,181 అక్షరాలలో ఇరువది ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఒక వంద ఎనభై ఒక రూపాయలు వచ్చినవి వచ్చిన రూపాయలను యూనియన్ బ్యాంక్ అకౌంట్లో జమ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి హనుమకొండ మరియు శ్రీ సరస్వతి సేవాసమితి సభ్యులు కౌంటింగ్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు భక్తులు యూనియన్ బ్యాంక్ సిబ్బంది ఆలయ కార్య నిర్వహణ అధికారి పి కిషన్ రావుపిఎస్ ముల్కనూర్ పోలీస్ సిబ్బంది అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## గచ్చిబౌలి సీపీఐ పార్టీ కార్యదర్శి చంద్రమ్మ భర్త రామస్వామి మృతి పట్ల పార్టీ సంతాపం

- సి పి ఐ పార్టీ ఆర్థిక సహాయం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**



శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నీ టెలికం నగర్ సిపిఐ శాఖ పార్టీ కార్యదర్శి సి చంద్రమ్మ భర్త రామస్వామి అనారోగ్య కారణాలతో ఉస్మానియా హాస్పిటల్ లో అకాల మరణం చెందడం జరిగింది. వారిని సిపిఐ శేర్లింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కే చందు యాదవ్ ఏఐటీయూసీ శేరిలింగంపల్లి అధ్యక్షులు తుపాకుల రాములు సహాయ కార్యదర్శి జెట్టి శ్రీనివాస్ లు మండల కార్యవర్గ సభ్యులు నారాయణ కొండలు లతో కలిసి వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. భవిష్యత్ లో కూడా పార్టీ వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# మహాదేవ పురం జాస్మిన్ లేఔట్ లో ఘనంగా సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

హైదవ ధర్మ జాగరణ సేవ ఆర్గనైజషన్ అద్వర్యం లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 129 జయంతి కారిక్రమం జాస్మిన్ లేఔట్ ,మహాదేవపురం 277 డివిజన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. భారత దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చూపిన అసాధారణ ధైర్యం, త్యాగం, నాయకత్వాన్ని స్మరించుకునే ముఖ్యమైన సందర్భం గా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ ను అందరు స్మరించు కోవాలన్నారు. సుభాష్ చంద్ర బోస్ గారు "జై హింద్" అనే నినాదంతో యువతలో దేశభక్తిని రగిలించారన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ భారత స్వాతంత్ర్య పోరాటానికి కొత్త దిశను ఇచ్చింది. స్వేచ్ఛ కోసం ప్రాణాలనైనా అర్పించేందుకు సిద్ధంగా ఉన్న పరాక్రమశీలుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారు.పరాక్రమ దివస్ మనకు ధైర్యం, ఆత్మవిశ్వాసం, దేశసేవ అనే విలువలను గుర్తుచేస్తుంది. ముఖ్యంగా యువతలో దేశభక్తి, కర్తవ్యబోధను పెంపొందించడంలో ఈ దినానికి విశేషమైన ప్రాముఖ్యత ఉంది అనే స్మరించు కున్నారు. గెస్ట్ మరియి హైందవ ధర్మ జాగరణ బృందం ఈ కార్యక్రమంలో దంపన బోయిన శ్రీనివాసు (అధ్యక్షులు), శివానందం (వర్కింగ్ ప్రెసిడెంట్),( ఉపదక్షులు ) ఓంకార్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, డీఎల్ఎన్ చారి, జానకి రామ్, శివరాజ్ చింత (జనరల్ సెక్రటరీ), ( కోశాధికారి



)సుమన్ రెడ్డి జి, (హానరీ అడ్వైసర్) వాసుదేవరావు, మల్లేశం, లక్ష్మీ రెడ్డి, (ఆర్గనైజింగ్ సెక్రెక్టరీ )రేవతి సింగ్, కిష్ట రెడ్డి, సుబ్బి రామ్ రెడ్డి(మీడియా కోఆర్డినేటర్ ) తిరుపతి రెడ్డి, లక్ష్మణ్ రావు, సజ్జ వెంకటేశ్వరరావు,(కల్చరల్ సెక్రెక్టరీ )సాయినాథ్, జి. విక్రమ్, జి. రాజేష్, (జాయింట్ సెక్రెక్టరీ)సందీప్ జాదవ్, శ్రీకాంత్, నాగభూషణం, ఆంజనేయలు హల కాలనీ ప్రెసిడెంట్, పిట్ల మల్లేష్ , రాధికా లతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# అతివేగంగా,నిర్లక్ష్యంగా నడుపుతూ ముగ్గురి మరణానికి కారణం అయిన బస్ డ్రైవర్ కు 02 సంవత్సరాల జైలు శిక్ష

- జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయ్ తీర్పు
- వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ ముగ్గురి మరణానికి కారణం అయిన బస్ డ్రైవర్ వరకోలు ఐలయ్య కు 02 సంవత్స రాల జైలు శిక్ష విధిస్తూ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయ్ తీర్పు వెల్లడించినట్లు వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ తెలిపారు.వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లికి చెందిన ఈడ్ల కొమురయ్య తన మేన కోడలు ,మేనకోడలు భర్త, మెనకోడలు బావ కొడుకు కొమురయ్య ఇంట్లో శుభకార్యానికి హాజరై తిరుగు ప్రయాణంలో వారి స్వగ్రామమైన గౌరవరం వెల్లుచుండగా వేములవాడ మండలం పాజుల్ నగర్ గ్రామ శివారులో వేములవాడ బస్ డిపో కి చెందిన బస్ డ్రైవర్ అతివేగంగా,నిర్లక్ష్యంగా నడుపుతూవారి వాహనాన్ని గుద్దగా వారు మరణించగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో కొమురయ్య పిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి నిందుతుణ్ణి రిమాండ్ కి తరలించడం జరిగింది.అనంతరం అప్పటి వేములవాడ రూరల్ సి.ఐ మాధవి కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా సిఎంఎస్.ఐ శ్రవణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సాక్షులను ప్రవేశపెట్టగా ప్యాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ విక్రాంత్ వాదించగా కేసు పూర్వాపలాలను పరిశీలించిన మేజిస్ట్రేట్ జ్యోతిర్మయ్ నిందుతుని 02 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, లిరూ. 10,000/- జరిమాన విధించనట్లు



వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ తెలిపారు.

# కన్నారెడ్డి గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మాణానికి ఘనంగా భూమిపూజ

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి :**

నాగిరెడ్డిపేట్ మండలంలోని కన్నారెడ్డి గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మాణానికి శనివారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. గ్రామాభివృద్ధిలో భాగంగా నిర్మిస్తున్న ఈ కార్యాలయ భవనం కోసం రాజిరెడ్డి (తాండూరు) ఉదారతతో భూమిని విరాళంగా అందజేశారు.ప్రముఖుల సమక్షంలో శంకుస్థాపన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ గౌడ్, ప్రముఖ నాయకులు విఠల్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామానికి సొంత భవనం ఏర్పాటు కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. భూమిని విరాళంగా ఇచ్చిన రాజిరెడ్డిని ఈ సందర్భంగా అతిథులు ప్రత్యేకంగా అభినందించారు.పాల్గొన్న ప్రతినిధులు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,

**అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు:**

బిసి కార్యదర్శి సాయిబాబా సర్పంచ్‌లు మల్లేశం (రాఘవపల్లి), ధర్మారెడ్డి, బంజారా సర్పంచ్, మెల్లెకుంట సర్పంచ్, మరియు కన్నారెడ్డి సర్పంచ్ సాయిలు. అధికారులు ఎఫ్.ఏ శ్రీనివాస్, విలేజ్ సెక్రటరీ రమేష్. గ్రామ ప్రతినిధులు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు.నవీన హంగులతో నిర్మించనున్న ఈ భవనం ద్వారా గ్రామ ప్రజలకు పాలనా



సేవలు మరింత చేరువవుతాయని సర్పంచ్ సాయిలు తెలిపారు. కార్యక్రమం అనంతరం గ్రామస్తుల సమక్షంలో మిఠాయిలు పంపిణీ చేశారు.

# అంతర్ జిల్లా గొర్రెల దొంగల ముఠా అరెస్ట్

- 40 గొర్రెలు స్వాధీనం
నిందితులకు రిమాండ్..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పరిధిలో అంతర్ జిల్లా గొర్రెల దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 40 గొర్రెలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం తదితర జిల్లాల్లో పలు కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గంభిరావుపేట గ్రామానికి చెందిన బుర్రబోయిన కుంటయ్య, లంబ తిరుపతి, ఎక్కలదేవి పర్వతాలు అనే రైతులు మర్రిగడ్డ గ్రామ శివారులో గొర్రెల మందను మేపుతుండగా, తేదీ 11-01-2026 రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వారి మందల నుంచి 20 గొర్రెలను దొంగిలించారు. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు సూచనల మేరకు, ఎస్.ఐ రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారాలు మరియు నమ్మదగిన సమాచారంతో నిందితులైన కోట పోచయ్య, గోల్లేని కుమార్లను అదుపులోకి తీసుకున్నారు.విచారణలో వీరు సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో కార్, ట్రాలీ ఆటోలో గొర్రెలను దొంగతనం చేస్తున్నట్లు అంగీకరించారు. నిందితుల వద్ద నుంచి మొత్తం 40 గొర్రెలను స్వాధీనం చేసుకుని, వారిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కేసులో మరికొంత మంది నిందితులు పరారీలో ఉన్నారని, వారిని




త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు. ఇక ఈ నిందితులపై తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, వరంగల్, ఖమ్మం, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో గొర్రెల దొంగతనాలకు సంబంధించిన పలు కేసులు నమోదై ఉండగా, అవి ప్రస్తుతం కోర్టుల్లో విచారణలో ఉన్నట్లు తెలిపారు.కేసును చాకచక్యంగా ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన ఎస్.ఐ రమేష్, కానిస్టేబుళ్లు రవి, ప్రమోద్, మనోహర్లను సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు.

# స్వాతంత్రం కోసం ప్రత్యేక ఆర్మీని ఏర్పాటు చేసిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్

- శాత్రాజ్ పల్లి గ్రామంలో ఘనంగా బోస్ జయంతి వేడుకలు
- బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

భారతదేశ స్వాతంత్రం కోసం ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించి స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. శుక్రవారం సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజ్ పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ బ్రిటిష్ వారి చెర నుండి భారత్ కు విముక్తి కల్పించాలనే ఉద్దేశంతో విదేశాల్లో ఉన్న భారతీయులతో కలిసి ఆజాద్ హింద్ ఫౌజ్ ను పునఃసంఘటితం చేసి, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆర్మీ ని ఏర్పాటు చేసి స్వాతంత్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి బోస్ అని ఆయన సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సుభాష్ యూత్ అధ్యక్షులు వికుర్తి సాయి ,మాజీ పాక్స్ చేర్మెన్ ఏనుగు





తిరుపతి రెడ్డి ,నల్లా సతీష్ రెడ్డి ,గుడిసె అనిల్ అయుత వెంకటేష్ , కిషన్ రెడ్డి,మధు,బండ మహేందర్ వీరేందర్ భూపేందర్,రెడ్డి, దాస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# టి పి సి సి జనరల్ సెక్రటరీ వి.జగదీశ్వర్ గౌడ్ చే అక్షిత దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

అక్షిత దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంను టిపిసిసి జనరల్ సెక్రటరీ, శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా శుక్రవారం రోజున నల్లగండ్ల వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షిత దినపత్రిక లో వారు రాసే వార్తలు ప్రజల సమస్యలను సంబంధిత అధికారులకి, ప్రజా ప్రతినిధుల దృష్టి కి తీసుకెళ్లి వారి మధ్య వారధిగా పనిచేస్తూ సత్వరం స్పందించి సమస్యలను పరిష్కారం చేసే విధంగా పని చేయడం అభినందనీయం అని అన్నారు. అలాగే పత్రికా యాజమాన్యం కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాజిద్ , మియా పూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కుడుకుంట్ల రాంబాబు, నర్సింలు, తెలంగాణ అంబేద్కర్ సంఘము రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య, వై.రాంబాబు, రాచమల్ల భాస్కర్ గౌడ్, శశిధర్ పట్వారీ, కాంగ్రెస్ పార్టీ యువ నేత మిరియాల ప్రీతం కుమార్, శేరిలింగంపల్లి అక్షిత దినపత్రిక ప్రతినిధి బండి రామకృష్ణ గౌడ్, వంగ సదానందం లు పాల్గొన్నారు.

# భాగ్యరధి డిగ్రీ కళాశాలలో "డిసిప్లిన్, డిసిషన్, డ్రగ్‌ఫ్రీ ఫ్యూచర్" అంశంపై అవగాహన సదస్సు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

భాగ్యరధి డిగ్రీ కళాశాలలో "డిసిప్లిన్, డిసిషన్, డ్రగ్‌ఫ్రీ ఫ్యూచర్" అంశంపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా యూనివర్సిటీ లెవెల్ & గెస్ట్ ఫాకల్టీగా పని చేస్తున్న ప్రసన్న లక్ష్మీ పాల్గొని విద్యార్థులకు విలువైన సందేశాలు అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలో పెరుగుతున్న దుర్వ్యసన సంస్కృతి, అసాంఘిక కార్యకలాపాలను ఎదుర్కొనే బాధ్యత యువతపై ఉందని స్పష్టం చేశారు. మన దేశానికి ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధం నేటి యువతేనని, వారు సరైన మార్గంలో నడిస్తే దేశ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని అన్నారు. శాంతితో పాటు క్రమశిక్షణను అలవాటు చేసుకోవడం ద్వారానే ప్రతి వ్యక్తి ఉన్నత స్థాయికి చేరుకోగలడని, అదే విజయానికి తొలి మెట్టు అని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ గారు, కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ గారు, అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# శ్రీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 280వ డివిజన్ జగదిరిగుట్టలోని శ్రీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన 55వ కళ్యాణ మహోత్సవం సందర్భంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు ఆయన ధర్మపత్ని హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామి వారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ధర్మకర్తలు బుచ్చి రెడ్డి, వేణు గౌడ్, రవీందర్, రాజు, సునీత, శ్రీనివాస్ చారి, డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్, కృష్ణ గౌడ్, పిల్లి ఆంజనేయులు, మాధవి రెడ్డి, సంజీవ్ రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవ్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, అరుణ్ రెడ్డి, చంద్రకళ, అనిత రెడ్డి, రజిత, గఫ్ఫార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఐఏఎస్‌లకు పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన ఎదులాపురం నీరజ వెంకటేష్..!!

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 23 :**

ఐఏఎస్‌గా పదోన్నతి పొందిన మధుసూదన్ నాయక్‌ను పదోన్నతి శుభసందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. అదేవిధంగా ఐఏఎస్‌గా పదోన్నతి పొందిన శ్యామ్ ప్రసాద్ లాల్‌ను కూడా మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా, ఐఏఎస్ అధికారులుగా వారు చేపట్టబోయే బాధ్యతలు మరింత విస్తృతంగా ఉండనున్నాయని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ విధానాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ, నిబద్ధతతో సేవలు అందించాలని కోరారు.పదోన్నతి సందర్భంగా మధుసూదన్ నాయక్, శ్యామ్ ప్రసాద్ లాల్ లకి కృతజ్ఞతలు తెలిపిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదులాపురం నీరజ వెంకటేష్.



# గ్రామ దేవతలకు ఒడిబియ్యలా సమర్పణ

**మల్కాజిగిరి నీలగిరి వార్త జనవరి 23**

నేరేడ్మెట్ గ్రామ బొడ్రాయి 11వ వార్షికోత్సవం సందర్భంగా ఈరోజు నేరేడ్మెట్ గ్రామంలో ఉన్న అన్ని అమ్మవార్లకు ఒడిబియ్యం సమర్పించారు.ఒడిబియ్యం సమర్పించిన అమ్మవార్ల దేవాలయాలు శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వనాధ దేవాలయ అవరణలోని శ్రీ నల్లపోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయంశ్రీ నల్లపోచమ్మ దేవాలయం మూడుగుళ్లు శ్రీ నల్ల పోచమ్మ ముత్యాలమ్మ దేవాలయంన్యూ విద్యనగర్ శ్రీ పోచమ్మ దేవాలయం ఆర్కే పురం శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం శ్రీ ముత్యాలమ్మ దేవాలయం ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న బొడ్రాయి కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బొడ్రాయి కమిటీ సభ్యులు మాట్లాడుతూ, బొడ్రాయి ఆశీస్సులతో గ్రామం సుఖ సంతోషాలతో ఉందని తెలిపారు. గ్రామ ప్రజలు అందరూ ఏకతాటిపై నడిచి బొడ్రాయి ఆశీస్సులు పొందాలని కోరుకున్నారు.





# ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ఆధ్వర్యంలో కార్యాలయంలో ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వి. ప్రశాంతి, ఎ సి పి వెంకట రమణ వివిధ విభాగాలకి చెందిన అధికారులు పాల్గొన్నారు. మియాపూర్ సర్కిల్ లో డిప్యూటీ కమిషనర్ శశి రేఖ అద్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్స్ సిబ్బంది తో పాటు కలసి ఓటు హక్కు ను వినియోగించాలని తెలిపారు. సర్కిల్ ఆఫీస్ లో వున్నా స్టాఫ్ అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనీ ప్రతిజ్ఞ చేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలలో భాగంగా మాదాపూర్ సర్కిల్ –50, జి హెచ్ ఎం సి డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ, అధికారులు, సిబ్బందితో కలిసి ఓటర్ల ప్రతిజ్ఞ నిర్వహణ ఓటర్లు ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాలోన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే పద్దెనిమిది సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి తప్పని సరిగ్గా ఓటు హక్కు ను వినియోగించాలని ఆయన తెలిపారు.




# రోడ్డు తవ్వారు.... వేయడం మరిచారు

**- సుభాష్‌నగర్ డివిజన్‌లో రోడ్డు పనుల పై అధికారుల అలసత్వం..**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

సుభాష్‌నగర్ డివిజన్‌లో రోడ్డు పనుల ఆలస్యం ప్రజలు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని తక్షణమే ప్రారంభించాలని కొంపల్లి సర్కిల్ డిప్యూటీ ఇంజనీర్ ను కలవడం జరిగింది.ఈ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జి హెచ్ ఎం సి సుభాష్‌నగర్ 130 డివిజన్‌లోని భవానీనగర్ ప్రాంతంలో రోడ్లు తవ్వి తిరిగి రోడ్లు వేయకుండా అధికారులు తీవ్రంగా ఆలస్యం చేయడంపై స్థానికులు కొంపల్లి సర్కిల్ డి ఈ ఇంజనీరింగ్ కలిసి మాట్లాడుతూ, రోడ్డు పనులు శాంక్షన్‌లో ఉన్నప్పటికీ, పనులు ఇంతవరకు ప్రారంభించలేదని ప్రజలు డ్రైనేజీ వ్యవస్థ వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా రోడ్డును కబ్జా చేసిన వ్యక్తి డాక్యుమెంట్లను పరిశీలించి, లేఅవుట్ ప్రకారం రోడ్డు కబ్జాపై హైడ్రా హైడ్రా కు ఫిర్యాదు చేస్తామని ఆకుల సతీష్ టీం స్పష్టం చేసింది. అదేవిధంగా, సమస్య లేని ప్రాంతాల్లో కనీసం 80 మీటర్ల వరకు రోడ్డు మరియు డ్రైనేజీ పనులు వెంటనే ప్రారంభించాలని డిప్యూటీ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి కి అక్కడికక్కడే ఫోన్ ద్వారా కోరడమే కాకుండా, రోడ్డు వేయకుండా ప్రజలను ఇబ్బంది పెడితే ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ఎంతవరకైనా వెళ్తామని తెలుపగా వారు తక్షణమే పరిశీలించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్,నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, పాండు, శ్యామ్ రెడ్డి,రవి మరియు స్థానిక బస్తీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజల అభీష్టమేరకు కంటోన్మెంటును జిహెచ్ఎంసి లో విలీనం చేయాల్సిందే : మధుయాష్కి గౌడ్

**- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపడుతున్న దీక్షకు సంఘీభావం తెలిపిన మధుయాష్కి**

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (జనవరి 23):**

కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసి లో విలీనం చేయాలన్న డిమాండ్ తో నాలుగు రోజులుగా దీక్ష నిర్వహిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ మద్దతు తెలిపారు. శుక్రవారం శ్రీగణేష్ చేపడుతున్న దీక్షా శిబిరం వద్దకు వెళ్లిన మధుయాష్కీ .. తన సంఘీభావని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటోన్మెంట్ ను జిహెచ్ఎంసిలో విలీనం చేయాలన్న డిమాండ్ న్యాయ సమ్మతమైనదన్నారు. కంటోన్మెంట్లో నివసిస్తున్న ప్రజలకు సకాలంలో ఇంటి అనుమతులు, తాగు నీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర కనీస మౌలిక వసతులకు పొందాలంటే ఇబ్బందులు పడాల్సిన పరిస్థితిలో ఏర్పడ్డాయి అన్నారు. ఈ విషయంలో స్థానిక ఎంపీ అయిన ఈటల రాజేందర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఒకప్పుడు నగరానికి శివారులో కంటోన్మెంటు ఉండేదని, ఇప్పుడు నగర విస్తరణతో జిహెచ్ఎంసిలో భాగమైందన్నారు. లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారితో పాటు పలు రాష్ట్రాల ఎంపీలతోనూ మాట్లాడి కంటోన్మెంట్ ల విలీనంపై చర్చించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ విషయంపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వాలు పనిచేయాల్సిందేనని పేర్కొన్నారు. కంటోన్మెంట్ ను జిహెచ్ఎంసి లో విలీనం చేసే వరకు జరిగే పోరాటంలో, నా సంపూర్ణ మద్దతు ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ కూడా అండగా ఉంటుందన్నారు.




# నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సై శంకర్

**మల్కాజ్‌గిరి నీలగిరి వార్త 23 జనవరి**

సేవే లక్ష్యంగా సామాజిక మాధ్యమమైన వాట్సాప్‌ను సేవా కార్యక్రమాలకు ఉపయోగించుకోవాలనే ఆలోచనతో "మానవసేవే మాధవసేవ" పేరుతో 2016లో కుమ్మరి రాజు తన మిత్రుడు మహమ్మద్ రషీద్‌తో కలిసి వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. రాజకీయాలకు అతీతంగా హైదరాబాద్ లోని తమ మిత్రులు, బంధువులను ఈ గ్రూపులో చేర్చుకొని, పేదలకు సహాయం, అవసరమైన వారికి తోడ్పాటు, సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ వస్తున్నారు.మానవసేవే మాధవ సేవ గ్రూప్ ఏర్పాటు పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, తాము ఈ దశాబ్ద కాలంలో చేసిన సేవా కార్యక్రమాలు, వాటి ద్వారా అనేక మంది యువకులకు ప్రేరణ కలగాలనే ఉద్దేశంతో 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రూపొందించారు. ఈ క్యాలెండర్‌ను కుమ్మరి రాజు తన బాల్య మిత్రుడు సాయిబాబా, గ్రూప్ సభ్యులు మహమ్మద్ రషీద్, డాక్టర్ సుధాకర్, జంగాల శ్రీరామ్, యాదవుల సహకారంతో సిద్ధం చేయించారు.శుక్రవారం సాయి నగర్‌లోని సాయిబాబా దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్సై శంకర్ చేతుల మీదుగా, ఆలయ ట్రస్ట్ సభ్యులు మరియు మానవసేవే మాధవసేవ ప్రతినిధుల సమక్షంలో క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడుతూ, గ్రూప్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శంకర్, సాయి బాబా, మానవసేవే మాధవ సేవ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, ఉదారి సత్యనారాయణ యాదవ్, అనిత, సక్కురి భాస్కరరావు, రెడ్డిపల్లి శ్రీనివాస్, యాదగిరి,తో పాటు



**సాయిబాబా ఆలయ ట్రస్ట్ ప్రతినిధులు:** కె. వెంకటేశం (సీనియర్ ట్రస్టీ),పీ. ప్రభాకర్ (సీనియర్ ట్రస్టీ),ఎం. నాగ సతీష్ (ట్రస్టీ),బి. శ్రీనివాస్ శర్మ (మేనేజర్ సాయి సమాజ్ చారిటబుల్ ట్రస్ట్) తదితరులు పాల్గొన్నారు.

# వేగం కన్నా.... ప్రాణం మిన్న

**- జిల్లా ఎస్పీ, తాండూర్ ఎమ్మెల్యే**

**తాండూరు,జనవరి 23 నీలగిరి వార్త:**

వేగం కన్నా.... ప్రాణం మిన్న అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అన్నారు. నిబంధనలు పాటిద్దాం.. సురక్షితంగా గమ్యం చేరుదాం, గురువారం తాండూరులో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా 'అలైవ్ అరైవ్' కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ఇంద్ర చౌక్ నుండి ఆర్య వైశ్య ఫంక్షన్ హాల్ మీదుగా భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రోడ్డు నిబంధనలపై నినాదాలు చేశారు.అనంతరం స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సదస్సులో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు కేవలం ఒక వ్యక్తి ప్రాణాన్ని తీయడమే కాకుండా, ఆ కుటుంబం మొత్తాన్ని రోడ్డున పడేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కుటుంబ పెద్దను కోల్పోయిన ఇళ్లు ఆర్థికంగా, సామాజికంగా చితికిపోతాయని గుర్తు చేశారు. జిల్లా పోలీస్ శాఖ తరపున 2026 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలను కనిష్ట స్థాయికి తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ లక్ష్య సాధనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరుకోవడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఎస్పీ వివరించారు. ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు అతివేగాన్ని నియంత్రించుకోవాలని, 'వేగం కంటే ప్రాణం మిన్న' అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి ప్రాథమిక నియమాలను విస్మరించకూడదని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం అనేది భయం వల్ల కాకుండా, బాధ్యతగా భావించాలని ఆయన పిలుపునిచ్చారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటివి ప్రాణాంతకమని అన్నారు.ఈ కార్యక్రమం లో తాండూర్ డిఎస్పి ఎన్.యాదయ్య,టౌన్ ఇన్స్పెక్టర్ సంతోష్, కరణ్ కోట్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ జయ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, నాయకులు, యువకులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# రైతుల సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

నవాబ్ పేట్ మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో నవాబ్ పేట్ మండలానికి సంబంధించిన రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం రాయితీ పై పరికరాలను పంపిణీ చేసిన చేవెళ్ల శాసన సభ్యులు "కాలే యాదయ్య".ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సంక్షేమాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. దేశానికి అన్నం పెట్టేవాడు రైతు అని, వ్యవసాయ రంగంలో ప్రస్తుతం టెక్నాలజీకి సంబంధించిన యంత్రాలను ఉపయోగించి రైతులు వ్యవసాయం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన =o.36,04,176/- (రూపాయలు ముప్పైఆరులక్షల నాలుగు వేల ఒకవందడెబ్బైఆరు) విలువ విలువ గల 36 కళ్యాణ లక్ష్మీ / షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న, ఎంపీడీవో అనురాధ నవాబు పేట్ మండల సర్పంచుల అధ్యక్షులు మాలీష్ బల్వంత్ రెడ్డి, నవబుపెట్ సర్పంచ్. నరసింహారెడ్డి, లింగంపల్లి సర్పంచ్ శోభ పరమేశ్వర్, నవాబు పేట్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కందాడ నాగిరెడ్డి, పోలీసు రామ్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు చిట్టెపు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ రావు గారి వెంకట్ రెడ్డి.



# మర్రిచెట్టు తండాలో ఘనంగా శ్రీరంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

మాఘ మాసంలో భాగంగా దేవరకొండ మండలంలోని మర్రిచెట్టు తండా గ్రామంలో అంగరంగ వైభవంగా పండగ వాతావరణంలో నియమ నిష్ఠలతో కన్నుల పండుగ శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు గ్రామ తండావాసులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాండాలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఐదు రోజుల బోగ్ బండారో కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ పూజారి తెలిపారు. ప్రతి సంవత్సరం ఇదే మాసంలో ఆలయ పూజారి నేనావత్ కిషన్ బావోజీ ఆధ్వర్యంలో.. స్వామివారి హోమం నిత్య హోమం నిత్య అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి సంవత్సరం మాఘమాస అమావాస్య రోజు నుండి ఐదు రోజులపాటు దేవుని నిష్టతో ఉండి గ్రామంలో ఉన్న భక్తులందరూ ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటామని తెలిపారు. ఈ సాంప్రదాయం తండాలోని తాత ముత్తాతల నుండి ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయమని పేర్కొన్నారు. చివరి రోజు కావడంతో ఆలయ పూజారి కిషన్ పార్వతి ఆధ్వర్యంలో మర్రిచెట్టు తండా గ్రామంలో ఎంతో ఘనంగా బోగ్ బండారో కార్యక్రమం నిర్వహించడం



జరిగింది. కార్యక్రమాన్ని చూడటానికి చుట్టూ పక్కన ప్రాంత గ్రామ వాసులు భక్తులు గ్రామస్తులు పాల్గొని స్వామివారిని చూసి అన్న ప్రసాదన్న చేసి స్వామివారి ప్రసాదాలు అందించారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ తో పాటు బావోజీలు గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు.

# మహిళా సంఘ భవనాన్ని మంజూరు చేయగలరని

## - ఎంపీడీవో గారికి వినతి పత్రం.

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ గారి సూచన మేరకు శుక్రవారం కొండమల్లేపల్లి మండలంలో గల గుర్రపుతండ గ్రామపంచాయతీలో మహిళా సంఘం భవనం మంజూరు చేయాలని కొండమల్లేపల్లి ఎంపీడీవో స్వర్ణలత గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుర్రపు తండా గ్రామపంచాయతీ సర్పంచ్ రామావత్ సేవనాయక్ పాల్గొన్నారు.



# మర్రిచెట్టు తండాలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన సర్పంచ్ గీతా జైలాల్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ గృహాలను నిర్మించి ఇల్లు లేని పేదవారికి అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు మండలంలోని మర్రిచెట్టు తండా లో నేనావత్ బుజ్జి దేశ్యా నాయక్ కు ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది. పూర్తయిన ఇంటిని కుటుంబ సభ్యులతో కలిసి మర్రిచెట్టు తండా సర్పంచ్ నేనావత్ గీతా జైలాల్ శుక్రవారం గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సర్పంచ్ గీతా జై లాల్ ను శాలువతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూడవత్ బాలాజీ నాయక్, వార్డు సభ్యులు, సెక్రటరీలు కీర్తి, నస్రీన్, హౌసింగ్ ఏ ఈ ఎల్లయ్య, ఎఫ్ ఎ శకృతండా, తాండ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అశోక్ , అంగన్వాడీ టీచర్ కమల ,తండా పెద్దలు బావోజీలు తదితరులు పాల్గొన్నారు.



# ఖిల్లాబడి ఫ్రీ ప్రైమరీ పాఠశాలలో అక్షరాభ్యాసం

## - ఖిల్లా బడి ఫ్రీ ప్రైమరీ పాఠశాలలో శ్రీపంచమి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

శ్రీ పంచమి పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఖిల్లా బడిలోని ఫ్రీ ప్రైమరీ పాఠశాలలోని విద్యార్థులకుఎంఈఓ ఆదేశాల మేరకు స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రేబాక ఆధ్వర్యంలో శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రేబాక హాజరయ్యారు. స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రేబాక , హెచ్ఎం గీతారెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఫ్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రవేశపెట్టిందని తెలిపారు. నర్సరీ ఎల్కేజీ యూకేజీ ఫస్ట్ క్లాస్ విద్యార్థులకు ఆటపాటలతో చిన్నారులకు విద్యనభ్యసింపజేస్తున్నట్లు తెలిపారు. అందుకోసం పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు ఆట వస్తువులను ప్రభుత్వం అందించిందని తెలిపారు .ఈ సదా అవకాశాన్ని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరోజ, మమత, సద్గుణ,వనం పద్మ, ఆయా కోటమ్మ , మిడ్ డే మిల్స్ నిర్వాహకురాలు ముసిని పార్వతమ్మ, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ భవనానికి బోరు మోటర్ అందిస్తా

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఫోటో వీడియో వెల్ఫర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి తనవంతుగా ఎంత ఖర్చైనా బోరు మోటర్ అందిస్తానని తిమ్మాపురం మాజీ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొండ శ్రీశైలం యాదవ్ పట్టణ 20వ వార్డు మాజీ కౌన్సిలర్ కొంఢ్ర మల్లేశ్వరి ని తెలిపారు. దేవరకొండ ఫోటో వీడియో వెల్ఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కానుగుల ఆంజనేయులు భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు సమడం జయరాములు తోపాటు కమిటీ సభ్యులతో కలిసి తిమ్మాపురం పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొంఢ్ర శ్రీశైలం యాదవ్, పట్టణ 20వ వార్డు మాజీ కౌన్సిలర్ కొంఢ్ర మల్లేశ్వరిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ భవన నిర్మాణానికి బోరు మోటారు సహాయం అందించాలని కోరడంతో వెంటనే స్పందించిన ఆయన ఆమె భవన నిర్మాణానికి ఎంత ఖర్చైనా బోరు మోటర్ అందిస్తానని తెలిపారు . ఈ సందర్భంగా అధ్యక్షులు కానుగుల ఆంజనేయులు తిమ్మాపురం పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొంఢ్ర శ్రీశైలం యాదవ్, దేవరకొండ పట్టణ 20వ వార్డు మాజీ కౌన్సిలర్ కొంఢ్ర మల్లేశ్వరి లకు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సందీప్, మణిదీప్, రాజశేఖర్, శివ, భాస్కర్, కొంఢ్ర సుజిత్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం

- మద్దిరాల నీలగిరి వార్త జనవరి 24
- జనవరి 27న మద్దిరాల మండల స్థాయి ఎమ్మార్పీఎస్ బహిరంగ సభ.
- ఫిబ్రవరి 5 న చలో కలెక్టరేట్ కార్యాలయం ముందు మహా ధర్నాలో ఎమ్మార్పీఎస్ ప్రత్యక్ష పోరాటం.
- ప్రభుత్వాలు పోలీసు యంత్రాంగం రాజ్యాంగ బద్ధంగా చట్టబద్ధంగా వ్యవహరించాలి.
- శిక్షలు కోర్టుల ద్వారా నిర్ణయాలు జరగాలి పోలీసులు చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదు.
- దళితులు ఇతర అణగారిన వర్గాలపై కేసులు పెడుతూ హత్యలు చేస్తే ఊరుకోం. - చట్టబద్ధంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుంది.

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగినది అభినవ అంబేద్కర్ మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం మండల ఇన్చార్జి కొడిశాల లింగయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి పాల్వాయి బాలయ్య మాదిగ మరియు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పార్టీల నాయకులు మాట్లాడుతూ కర్ల రాజేష్ లాకప్ డెత్ కు ప్రధాన కారకులైన నాటి చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేసి సర్వీసు సర్వీస్ నుండి తొలగించి హత్య కేసు నమోదు చేయాలని ప్రధాన రాజకీయ పార్టీలు సామాజిక ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు అనంతరం పాల్వాయి బాలయ్య మాదిగ మాట్లాడుతూ పోలీసుల



చిత్రహింసల వల్ల కోదాడ పట్టణ కేంద్రానికి చెందిన కర్ల రాజేష్ హత్య వెనుక ప్రత్యేకంగా ఉన్న నాటి డిఎస్పి శ్రీధర్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా కేవలం ట్రాన్స్ఫర్ చేసి ప్రతాప్ లింగం అనే కోదాడ సిఐని సస్పెండ్ చేయడం అంటే ఇది ముమ్మాటికీ కులతత్వమేనని విమర్శించారు హత్యలో నెం1 గా ఉన్న సురేష్ రెడ్డి మీద ఇతర శాఖల అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి పోలు సైదులు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఎస్ ఎ రజాక్ బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి రాంపాక నాగరాజు టీడీపీ మండల నాయకులు ఆకుల రమేష్ గౌడ్ నల్ల మధు అధికార ప్రతినిధి మాదాసు దయాకర్ రాంపాక సత్తయ్య ధర్మారపు రామచంద్రు కొమ్ము వెంకన్న మైసయ్య రాములు మహేష్ బత్తిని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్

## - షాద్ నగర్ వ్యాపారి పలబట్ల సతీష్ ఆధ్వర్యంలో ప్రారంభం
## - హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
## - ప్రత్యేక ఆకర్షణగా సినీ నటి ఐశ్వర్య రాజేష్

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్ 23/01/2026**

షాద్ నగర్ తో మొదలుపెట్టి పలుచోట్ల తన వ్యాపారాలను విస్తరింపజేస్తున్న పట్టణ వ్యాపారి పలుబట్ల సతీష్ కుమార్ జూబ్లీహిల్స్ లో చెక్ పోస్ట్ వద్ద విశిష్ట గోల్డెన్ డైమండ్స్ వ్యాపార సంస్థను శుక్రవారం ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కాగా, ప్రముఖ సినీ నటి ఐశ్వర్య రాజేష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ షాద్ నగర్ వ్యాపారులు రాష్ట్రవ్యాప్తంగా తమ వ్యాపారాలను విస్తరింప చేయడం సంతోషకరంగా ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సినీనటి ఐశ్వర్య రాజేష్ వ్యాపార సంస్థను ప్రారంభించి ఈ వ్యాపారం ఉన్నతికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వ్యాపారులు పలవట్ల సతీష్ కుమార్, వలబట్ల శివకుమార్, ఆనంద్ కుమార్ మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డిని శాలువాలతో సత్కరించారు. వినియోగదారులకు నాణ్యమైన బంగారం వజ్రాభరణాలు అందుబాటులోకి రానున్నయని ఈ సందర్భంగా నిర్వాహకులు వెల్లడించారు..





# మధుయాష్కి ని కలిసిన తెలంగాణ నిరుద్యోగ దివ్యంగా సంఘం ప్రతినిధులు

**హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 23):**

తెలంగాణ నిరుద్యోగ దివ్యాంగ సంఘం ప్రతినిధులు శుక్రవారం టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ని కలిసి తమ సమస్యలను వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలలో తమకు నాలుగు శాతం రిజర్వేషన్లను అమలు చేసేలా చూడాలని కోరారు. పోలీస్, ఆర్టీసీ తదితర సంస్థలలో నియామకాలలో తమకు 4 శాతం రిజర్వేషన్ అమలు జరిగేలా ప్రభుత్వంతో మాట్లాడాలని కోరారు. దీనిపై స్పందించిన మధుయాష్కి ప్రభుత్వంతో మాట్లాడుతామని పేర్కొన్నారు.



# చర్చిలకు రూ. 7లక్షల 20 వేలు మంజూరు

## - చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**తాండూరు,జనవరి 23 నీలగిరివార్త :**

తాండూరు నియోజకవర్గంలోని చర్చిలకు రూ. 7లక్షల 20 వేలు మంజూరు అయిన చెక్కులను తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో తాండూరు నియోజకవర్గంలోని రిజిస్టర్ ఉన్న పలు చర్చలకు తెలంగాణ ప్రభుత్వం చర్చి మెయింటనెన్స్ కోసం ఒక్కో చర్చ్ కు 30 వేల చొప్పున 24 చర్చ్ లకు గాను 7లక్షల 20వేల విలువ గల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ అంకిత్, కిరణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ పరిసర ప్రాంత నిరుద్యోగ యువతులకు శుభవార్త

**నీలగిరి వార్త / జనవరి 23/ మిర్యాలగూడ**

మిర్యాలగూడ పరిసర ప్రాంత గ్రామ నిరుద్యోగులకు విస్ డం ఎడ్యుకేషన్ అండ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో డి డి యూ – జీకే వై ప్రోగ్రాం ద్వారా జనరల్ జనరల్ డ్యూటీ అసిస్టెంట్ నందు ఉచిత నైపుణ్య శిక్షణ ఇచ్చి తదనంతరం జాబు కల్పించబడును. ఈ మూడు నెలలు ఉచిత శిక్షణ కాలంలో ఉచిత హాస్టల్, ఉచిత యూనిఫామ్ తో పాటు 3000 స్కాలర్షిప్ అందించడం జరుగుతుంది. కావున నిరుద్యోగ యువతులు ఇట్టి అద్భుత అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాం. సంప్రదించవలసిన చిరునామా విస్ డం ట్రైనింగ్ సెంటర్ సుధా బ్యాంక్ పైన మిర్యాలగూడ 6304491125



# మైనార్టీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తాసిల్దార్

**దేవరకొండ నీలగిరి వార్త**

కొండ భీమనపల్లి లో గల మైనార్టీ గురుకుల పాఠశాలను దేవరకొండ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయన పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందించే భోజనం మెనూ వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన రుచికరమైన భోజనం అందించాలని విధుల పట్ల అలసత్యం వహించవద్దని ఉపాధ్యాయులను కోరుతూ విద్యార్థుల ఉన్నతికి కృషి చేయాలని ఆయన తెలిపారు.



# శ్రీ శిరిడి సాయిబాబా జ్ఞాన సరస్వతి దేవాలయంలో వసంత పంచమి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని శ్రీ శిరిడి సాయిబాబా శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో వసంత పంచమి పురస్కరించుకొని దేవాలయంలో సరస్వతీ దేవికి అభిషేకం అష్టోత్తర పూజ చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలతో పాటు శిరిడి సాయిబాబాకు అర్చనలు పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు చిన్నారులచే శ్రీ జ్ఞాన సరస్వతి దేవి యజ్ఞం నిర్వహించగా సామూహిక సహస్రనామ లక్ష్మీ సరస్వతి దేవి 251 మంది చే కుంకుమార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా దేవాలయంలో నిర్వహించారు . ఈ సందర్భంగా గురుమాత జ్యోతిష్ణ దైవజ్ఞ రత్న జ్యోతిష్య బ్రహ్మజ్ఞాని శ్రీ రమణ చక్రవర్తుల మాతాజీ శ్రీ లక్ష్మీ నారాయణ సేవా సమితి హైదరాబాద్ వారిచే ప్రవచనాలు నిర్వహించగా హాజరైన భక్తులు కు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై శిరిడి సాయిబాబా దేవాలయం దినదినాభివృద్ధి జరుగుతూ భక్తులకు సాయిబాబా అనుగ్రహం పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఇల్లెందుల శ్రవణ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి దొడ్డి సుధాకర్, కోశాధికారి కర్నాటి జనార్ధన్, పానగంటి మల్లయ్య, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, పున్న వెంకటేశ్వర్లు శైలజ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నాంపల్లి గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో వసంత పంచమి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రాథమిక స్థాయిలోప్రతి విద్యార్థి తరగతి గదియే విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు ఏర్పడతాయని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. వసంత పంచమి పురస్కరించుకొని నాంపల్లిలోని గాంధీజీ విద్యా లయంలో మూడు సంవత్సరాలు పైబడిన చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో కలిసి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో వసంత పంచమి పురస్కరించుకొని 2026 27 సంవత్సరానికి గాను నర్సరీ నుండి పదవ తరగతి వరకు అడ్మిషన్లు తీసుకున్న వారికి అడ్మిషన్ ఫీజు మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేశారు.




# విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలి**

**- జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి భాను నాయక్**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

విద్యార్థిని, విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టేలా తల్లి తండ్రులు కృషి చేయాలని జూనియర్ కళాశాలలో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన పూర్వ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి భాను నాయక్ అన్నారు.జిల్లా కేంద్రంలో తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమయాన్ని వృధా చేయకుండా లక్ష్య సాధన దిశగా విద్యార్థిని, విద్యార్థులు దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. అధ్యాపకులు చదువు బోధించడంతోపాటు క్రమ శిక్షణను నేర్పితే తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు, అత్యధిక మార్కులు సాధించేలా, రెగ్యులర్ గా కళాశాలకు వచ్చేలా, మానసిక ప్రవర్తనను పరిశీలించాలని కోరారు. మొబైల్ ఫోన్ చూడటం భవిష్యత్తు అంధకారం అవుతుందని విద్యార్థులకు తెలిపారు. రాబోయే వార్షిక పరీక్షల్లో గత ఏడాది కంటే ఈ ఏడాది అత్యుత్తమ ప్రతిభను కనబర్చి అతిధి మార్కులు సాధించి కళాశాల కు తల్లి, తండ్రులకు పేరు తీసుకురావాలని చెప్పారు. కళాశాలలో ఇటీవల మధ్యాహ్నం భోజనం సౌకర్యాన్ని కల్పించామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఇంటర్మీడియట్ స్పెషల్



ఆఫీసర్ భీమ్ సింగ్ కళాశాలకు విచ్చేసి ప్రస్తుతం ఉన్న అమూల్యమైన సమయాన్ని విద్యార్థులను అన్ని విధాల తీర్చిదిద్ది ఉత్తమ ఫలితాలను సాధించే విధంగా కృషి చేయాలని అధ్యాపకులకు అయిన ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని చెప్పారు. మంచి ఫలితాలు సాధించాలని అదేవిధంగా పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిని తట్టుకోవడానికి యోగా, ఎక్సర్సైజ్ చేయాలని మంచి ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు. బాలలే రేపటి పౌరులు అని ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు రాబట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమావేశ పరిశీలకురాలు వినీల ప్రియాంక, అధ్యాపకులు విడిఎస్ ప్రసాద్, వాసు, బసురున్నిస, గురవయ్య,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు చీకూరి కృష్ణ, నవీన్ పేరెంట్స్, విద్యార్థి, విద్యార్థులు, పాల్గొన్నారు.

# జయ స్కూల్ నందు వసంత పంచమి వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

వసంత పంచమి సందర్భంగా జయ స్కూల్ నందు సరస్వతి దేవి పూజ నిర్వహించారు. చిన్నారులకు వేద పండితులు సామూహిక అక్షరాభ్యాసం చేయించారని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు సరస్వతీ దేవి వేషధారణలో అలరించారు. సరస్వతీ దేవి ఆశీస్సులతో విద్యార్దులు ఉన్నత చదువులు అభ్యసించి, గొప్పవారుగా ఎదగాలని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్ లు జెల్లా పద్మ, బింగి జ్యోతి లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ దేవాలయానికి దీపారాధన నూనె డ్రిల్స్ ఏర్పాటు

**- అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ మాజీ సైన్య కార్యదర్శి జక్కుల శ్రీనివాస్ యాదవ్**

**దేవరకొండ నీలగిరి వార్త**

శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ తల్లి దేవాలయంలో బంగారు గండి మైసమ్మ అమ్మవారికి అక్షరాల 40 వేల రూపాయలతో అమ్మవారి దేవాలయం చుట్టూ జాలి గ్రిల్స్ దాతగా చేయించడం జరిగింది. అలాగే మద్దెలమ్మ తల్లికి నిత్య దీపారాధన కొరకు జక్కుల శ్రీనివాస్ యాదవ్ ధర్మపత్ని రాజేశ్వరి దంపతులు 15ఖ+ ల దీపారాధన నూనె ఆలయ ప్రధాన అర్చకులు గంప ప్రవీణ్ కుమార్ శర్మ కి అందజేయడం జరిగింది వారికి ఆ అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ వేదమంత్రాలతో ఆశీర్వచనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్య గంప శశి శర్మ మాట్లాడుతూ దేవాలయానికి భక్తులు దేవాలయ కమిటీ సభ్యులు అందరు విరివిరిగా కానుకలు విరాళాలుగా ఇచ్చి దేవాలయ అభివృద్ధికి మరింత పాటుపడాలని కోరడం జరిగింది .







# కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసులో అధికారులను కాపాడుతున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి మౌనం వీడాలి

**- రాజేష్ కుటుంబానికి న్యాయం జరగాలి. అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్**

**- కర్ల రాజేష్ లాకప్ డెత్ మరణాన్ని ప్రభుత్వ హత్యగాముక్తకంఠంతో ఖండించిన అఖిలపక్ష నాయకులు**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 23**

మునగాల:మండలకేంద్రం స్థానిక గ్రంధాలయంలో అఖిలపక్షం సమావేశం నిర్వహించడంజరిగింది,ఈసమావేశానికి,పాత కోట్ల నాగరాజుమాదిగఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి అధ్యక్షత వహించారు, ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వేల్పుల సురన్న మున్నూరు కాపు బొర్ర భిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్,జాతీయఅధికార ప్రతినిధి,లు మాట్లాడుతూ, కోదాడ కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో నాటి కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి,సూర్యాపేట ఎస్పీ నరసింహా గారి పాత్ర ఉందని అన్నారు. నిజానికి కర్ల రాజేష్ ను అక్రమంగా ఏ పిర్యాదు లేకుండా చట్టవిరుద్ధంగా చిలుకూరు పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం డీఎస్పీ,ఎస్పీ లకు తెలుసు అని అన్నారు.ప్రతి రోజూ పోలీసు స్టేషన్ లాకప్ లకు సంబంధించిన సమాచారం ( డైలీ సిట్యువేషన్ రిపోర్ట్) ఎస్పీ, డీఎస్పీలకు ఉన్నప్పటికీ ఉద్దేశ పూర్వకంగానే నిర్లక్ష్యం చేసి రాజేష్ మరణానికి వారు కూడా కారకులయ్యారు అని అన్నారు. అంతేకాదు ఈ కేసును పక్కదారి పట్టించేందుకు మొదటి నుండి అన్ని విధాలుగా ప్రయ త్నాలు చేశారని అన్నారు.అందులో భాగంగానే, రాజేష్ పోస్టుమార్టం కు ముందు ఎస్పీ నరసింహ గాంధీ హాస్పిటల్ కు ఎస్ఐ సీఐ లను పంపించారని అన్నారు.పోలీసులే గాంధీ హాస్పిటల్ లో డాక్టర్లను , మరియు ముషీరాబాద్ మెజిస్ట్రేట్ ను మేనేజ్ చేసి పోస్టుమార్టం చేయించుకున్నారు .అందుకే ఆ రోజు డ్యూటీలో లేని లక్ష్మీకాంత్ రెడ్డి అనే రెడ్డి డాక్టర్ ను పిలిపించి పోస్టుమార్టం చేయించారు. వీడియో గ్రాఫర్ ను కూడా కోదాడ నుండి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రామకృష్ణ రెడ్డి ని పిలిపించారని అన్నారు. అందువలన ఈ కేసును కప్పి పుచ్చడానికి తీవ్ర ప్రయత్నాలు చేయడంతో తమ విధుల్లో నిర్లక్ష్యం వహించిన డీఎస్పీ శ్రీధర్ రెడ్డిని ఏ3 గా, ఎస్పీ నరసింహను ఏ 4 గా రాజేష్ లాకప్ డెత్ కేసులో చేర్చాలని డిమాండ్ చేశారు. పోలీసు శాఖకు నిజాయితీ ఉంటే ఈ ఘటన మీద ప్రధానంగా డీఎస్పీ ఎస్పీ పాత్రల మీద డిఐజి లేదా ఐజి లేదా అంతకన్నా ఉన్నత స్థాయి అధికారితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తక్షణమే స్పందించాలి స్థానిక ఎమ్మెల్యే గారు కుటుంబాన్ని పరామర్శించకపోవడం బాధాకరమన్నారు ఉత్తంకుమార్ రెడ్డి గారు పద్మావతి రెడ్డి గారు దళితుల పక్షమా లేక రెడ్ల పక్షమో తేల్చుకోవాలని పిలుపునిచ్చారు ఫిబ్రవరి 5వ తేదీన జరగబోయే కలెక్టరేట్ మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోదాడ





నియోజకవర్గనాయకులు సుంకరి అజయ్ కుమార్,ఎంఎస్పి జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఉపాధ్యక్షులు సిపిఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోగరు రమేష్, సిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతారాం,బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఎల్పి రామయ్య, ఎంఎస్పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను,బిజెపి పార్టీమండలఉపాధ్యక్షులు గోవింద చారి,బిఆర్ఎస్ పార్టీ మునగాల పట్టణ అధ్యక్షులు ఉడుం కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు గడ్డం లింగయ్య, ఎల్పి నాగబాబు,కోదాడ బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగడ్డం, లక్ష్మీనారాయణ,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి లింగరాజు, రేపాల గ్రామశాఖ అధ్యక్షులు మేరీగ వెంకటేశ్వర్లు, సాయి,రామరాజుతదితరులు పాల్గొన్నారు.

# హజ్రత్ సయ్యద్ సులేమాన్ షావలి ఉర్సు

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న హజ్రత్ సయ్యద్ సలేమాన్ షావలి ఖాద్రి ఉర్సు పవిత్ర గంధాన్ని అందుకోవడం కోసం విచ్చేసిన భక్తుల రాకతో పట్టణం పోటెత్తింది.ఈ ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.మంగళవారం సాయంత్రం దేవరకొండ మున్సిపాలిటీ నుండి ఊరేగింపుగా పూర వీధుల నుండి బయలుదేరి దర్గా వద్దకు చేరుకోక ఈ గంధాన్ని అందుకోవడానికి భక్తులు పోటీపడి ఒకరికొకరు తోచుకుంటూ పవిత్ర గంధాన్ని అందుకున్నారు. చుట్టుపక్కల గ్రామపంచాయతీ భక్తుల రాకతో దర్గా వద్ద సందడి నెలకొంది. దర్గా వద్ద గంధం లో పాల్గొన్న భక్తులు వారి మొక్కలు భాగంగా మొక్కలను చెల్లించుకున్నారు. దర్గా కమిటీ నిర్వాహ కమిటీ మాట్లాడుతూ రేపు ఉర్సు ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హాజరత్ సయ్యద్ సులేమాన్ షా వలి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ అహ్మద్ బాబా అండ్ బ్రదర్స్, సయ్యద్ అబ్జాల్, సయ్యద్ ఉస్మాన్ అండ్ బ్రదర్స్,సయ్యద్ సిద్ధిక్,సయ్యద్ అంజద్,సయ్యద్ ఎజాస్, సయ్యద్ ఖాజా పాషా, సయ్యద్ షబ్బీర్ సయ్యద్ సాబెర్, సయ్యద్ ఖాజా పాషా అండ్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహాపురం గ్రామంలో ఈనెల 25 వ తేదిన జరిగే మెగా ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

- స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న మెగా కంటి ఆపరేషన్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 23**

మునగాల:మండలకేంద్రములో ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 25వ తేదీ ఆదివారం నాడు నర్సింహాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలనందు, స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ ఆధ్వర్యంలోశ్రీ కోదం డరామస్వామిసేవాసమితి సౌజన్యంతో,మెగాకంటి ఆపరేషన్ క్యాంపు పోస్టర్ ఆవిష్కరణ జరిగింది, నర్సింహాపురం.గ్రామపంచాయతీ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ, ఆధ్వర్యంలో ఉపాధిహామీ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ యామిని,స్థానిక ఎంపిడిఓ కుంటల రమేష్ దీన్ దయాళ్, చేతుల మీదుగా. ఆవిష్కరించి తదుపరివారు మాట్లాడుతూ,మండలపరిధిలో ఉన్న అసలు కళ్ళు కనిపించని వృద్ధులు కను గుడ్డు పొర ఏర్పడిన వారు అలాగే వివిధ కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈక్యాంపు లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అలాగే అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు సూర్యాపేట లయన్స్ క్లబ్ వారిచే నిర్వహించడం. జరుగుతుందని అలాగే ఈ స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న.కార్యక్రమాలు అభినందనీయమని.అలాగే మండలంలో ఉన్న వివిధ గ్రామాల సర్పంచులు.ప్రభుత్వాలు అందించే నిధులతోనే. కాకుండా ప్రజలకు అవసరమైన. వివిధ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మిగిలిన వారికి ఆదర్శంగాఉండాలని. ప్రజలకు మెరుగైన. పాలనతోపాటు,వారివ్యక్తిగత. ఆరోగ్యభద్రతలకు ఇలాంటి కార్య క్రమాలు ఎంతో దోహదపడతాయనిఅన్నారు, ఈకార్యక్రమంలో ఉపాధిహామీ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ శైలజ, విజయ రాఘవ పురం నరసింహపురం గ్రామపంచాయతీ కార్యదర్శులు.పచ్చిపాల వెంకటేశ్వర్లు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు,



## మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న :- జారే





- ప్రజలకి నిత్యం అందుబాటులో ఉంటానన్న:- ఎమ్మెల్యే

**అన్నపురెడ్డిపల్లి,జనవరి 23, నీలగిరి వార్త న్యూస్:-**

అన్నపురెడ్డిపల్లి మండలంలో కోటి రూపాయలతో పలు అభివృద్ధి పనులకి శంకుస్థాపన కార్యక్రమాలలో అశ్వరావుపేట శాసనసభ్యుడు జారె ఆదినారాయణ పాల్గొన్నారు, ఎంఈఓ కార్యాలయం ప్రారంభోత్సవం 31 లక్షలు,జడ్పీహెస్ స్కూల్ నందు సైన్స్ ల్యాబ్ శంకుస్థాపన 15 లక్షలు,ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు ప్రారంభోత్సవం 11.5 లక్షలు,ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ లో కాంపౌండ్ వాల్ శంకుస్థాపన 30 లక్షలు,రైతు వేదిక వద్ద వ్యవసాయ పనిముట్ల పంపిణీ 8.2 లక్షలు,రైతువేదిక వద్ద సీఎంఆర్ఎఫ్ కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ 4.30 లక్షలు,ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి గ్రామం సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉపసర్పంచ్ మారగాని అశోక్, అన్నపురెడ్డిపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు వేముల నరేష్ బాబు,శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, జిల్లా నాయకులు పర్స వెంకటేశ్వర రావు, వేముల రమణ,కట్ట శివ, దుబ్బాకుల రాము,మరకాల లక్ష్మారెడ్డి, భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ జీవిత త్యాగం మరువలేనిది : పాగర్తి సుధాకర్

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లడుతూ భారతదేశ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన గొప్ప దేశభక్తుడనీ అన్నారు ఇతను 'నేతాజీ'గా ప్రసిద్ధి చెందారనీ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడటానికి జర్మనీ మరియు జపాన్ మద్దతుతో భారత జాతీయ సైన్యం (×చీూ)ను ఏర్పాటు చేసి, 'ఢిల్లీ చలో' నినాదంతో స్వాతంత్ర్య పోరాటాన్ని ఉధృతం చేశారనీ ఆయన జీవితం, త్యాగాలు దేశ ప్రజలకు స్ఫూర్తిగా నిలిచాయనీ అన్నారు , ఆయన 1897, జనవరి 23న ఒడిశాలోని కటక్‌లో ధనిక కుటుంబంలో జన్మించారనీ చిన్నతనం నుంచే చురుకైన విద్యార్థి, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో పెరిగారనీ అన్నారు పూర్తి స్వాతంత్ర్యం కోసం సాయుధ పోరాటమే సరైన మార్గమని నమ్మారు, "రక్తం ఇవ్వండి, స్వాతంత్ర్యం ఇస్తాను" అని పిలుపునిచ్చారు. భారత జాతీయ సైన్యంరూపకల్పన చేశారు రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ, జపాన్ సహాయంతో భారత జాతీయ సైన్యాన్ని (ఆజాద్ హింద్ ఫౌజ్) ఏర్పాటు చేశారు.బ్రిటిష్ వారిని దేశం నుండి తరిమికొట్టడం, భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడం ఆయన లక్ష్యం అని అన్నారు ఆయన ధైర్యం, త్యాగం, విప్లవాత్మక పోరాటం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గొప్ప స్ఫూర్తిని నింపాయి, నేటికీ ఆయన దేశభక్తికి చిహ్నంగా నిలిచారాని అన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లెబొయిన గోవింద రావు, నాయకులు కళ్యాణం నాగేశ్వరరావు , సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి, తోగేటి నాగచారి, పిట్టల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు..



## న్యూ ప్రజ్ఞ హైస్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

- బాలబాలికలకు అక్షరాభ్యాసం చేయించిన పాఠశాల కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 23**

మునగాల:మండల కేంద్రంలోని న్యూ ప్రజ్ఞా హైస్కూల్లో శుక్రవారం ఘనంగా వసంత పంచమి వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి,నిర్వహించారు.
ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జ్ఞానానికి, విద్యకు అది దేవత అయిన సరస్వతీ మాత ఆశీర్వాదాలను విద్యార్థిని విద్యార్థులకు, వారి కుటుంబ సభ్యులకు, గురువులకు ఇవ్వాలని కోరారు,సరస్వతి మాత బుద్ధిని ప్రకాశింపజేసి,ఏకాగ్రతను పెంపొందించి, సత్యమైన విద్యా మార్గంలో మనల్ని నడిపిస్తుందని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నూతనంగా ప్రవేశం పొందిన బాలబాలికలకు అక్షరాభ్యాసం చేశారు.
ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సరస్వతి దేవి పూజలు

**గట్టుప్పల్, నీలగిరి వార్త ప్రతినిధి, జనవరి 23:**

వసంత పంచమి సందర్భంగా శుక్రవారం గట్టుపల్ మండలం తేరటుపల్లి పెద్దమ్మ గుట్ట పైన కొలువుదీరిన సరస్వతి అమ్మవారికి పంచామృతాభిషేకలతో ఆలయ అర్చకులు అశోక్ ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.జ్ఞానం, విద్య, కళల కోసం భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. విచ్చేసిన భక్తులకు ప్రసాదములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు పాల్గొన్నారు.



## పాడి రైతులు ఆర్థికస్వావలంభన సాధించాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో పాడి రైతులు ఆర్థిక స్వాలంభన సాదించాలని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు. మండలం లోని కొత్తకొత్తూరు లో గోపాల మిత్ర ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ను నిర్వహించారు. 14 పశువులకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. 5 డిగ దూడలకు నట్టల నివారణ మందును త్రాగించారు. 15 పశువులకు సాధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో గోపాలమిత్ర ద్వారా రైతుల ఇంటి వద్ద కు పలు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పొడి ద్వారాలతో రై ఆర్థికంగా నిలఒణాలని సూచించారు. గోపాలమిత్ర వైద్య సేవలు ఆర్థికంగా నిలబడాలని సూచించారు. గోపాలమిత్ర వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ సాహిత్య, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, వార్డు "సభ్యులు బొల్లగాని వెంకటరామారావు, రావెళ్ల జ్యోతిబస్సు, కోటేశ్వరరావు, అయోధ్య, రామయ్య, వల్లాల కృష్ణ, చంద్రం, ప్రణీత్, నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రవి. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు

- చిన్నారులకు అక్షరాభ్యాసం... గురువులకు సన్మానం.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో వసంత పంచమి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో సరస్వతి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు అక్షర్యాభ్యాసం చేశారు. గురువులకు సన్మానం చేశారు. మంగాపురతండా పాఠశాలలో ఉన్న సరస్వతి విగ్రహం కు పూల మాలలు వేసి పూజలు చేశారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధీరావత్ అశోక్తేణి తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో సరస్వతి విద్యాలయంలో గత 40 ఏళ్ల గా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన గురువు మాధవరావు ను వాసవి భక్త రామదాసు క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేగూరి హనుమంతరావు, దోసపాటి కల్పన. నాగుబండి - శ్రీనివాసరావు, కొత్తా కరుణ, స్రవంతి, కళ్యాణి, శ్రీదేవి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు...





## పెరిక సంఘం జిల్లానూతన కార్యవర్గానికి - ఎమ్మెల్యే అభినందనలు

- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి,ని కలిసిన పెరిక సంఘం నేతలు....

- సూర్యాపేట జిల్లా పెరిక సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సముద్రాల రాంబాబు,

- ప్రధానకార్యదర్శి పత్తిపాక జనార్ధన్,

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 23**

మునగాల:కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోమర్యాదపూర్వకంగాకలుసుకున్నారు.శుక్రవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నూతనకార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి,వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.కుల సంఘాలు సామాజిక అభివృద్ధికి తోడ్పడాలని ఆమె కోరారు.ఈకార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బుడిగం కిరణ్ కుమార్, రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పెరిక హాస్టల్ ప్రధానకార్యదర్శి సుందరి వెంకటేశ్వర్లు, లారీ అసోసియేషన్ అధ్యక్షులు తునం కృష్ణ, బచ్చు అశోక్, బత్తిని కృష్ణమూర్తి, శివయ్య, కోటేశ్వరరావు, వేణుధర్, నరసయ్య, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# భక్త రామదాసు ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ యూత్ సభ్యులు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో భక్త రామదాస్ జయంతి సందర్భంగా నేలకొండపల్లి యూత్ ఆధ్వర్యంలో భక్త రామదాసు విగ్రహానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు జెర్రిపోతుల అంజని , సోడేపొంగు ప్రశాంత్, మేజర్ గ్రామ పంచాయతీ 12వ వార్డు సభ్యులు రాయపూడి రోహిత్, 13వ వార్డు సభ్యులు కూడరెక్కల వినోద్ , గొలుసు పవన్ , సోమన బోయిన సాయి నవీన్, లక్కం శ్యామ్, కైలాసపు గోపి, మన్నె నరేష్, కడియాల నరేష్, కాసాని సందీప్ , పగిడి కత్తుల శ్రీకాంత్, పైడి కత్తుల గోపి, పగడి కత్తుల అంజి ,ఎ. రవి ఎ. సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కుబడిగా ప్రారంభమైన రామదాసు జయంతి ఉత్సవాలు

## - కళాకారుల కార్యక్రమాలతో మమ అనిపించిన ఉత్సవాలు.





**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో పరమ భక్త గ్రేసరుడు కంచర్ల గోపన్న (భక్తరామదాసు) జయంతి ఉత్సవాలు ప్రారంభం మొక్కుబడిగా ప్రారంభ మయ్యాయి. భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా యంత్రాంగం, భద్రాచలం దేవస్థానం, విద్వత్ కళాపీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలకు భక్తులు రాక వెలవెలబోయింది. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను నిర్వహించే విషయంలో అధికారులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. నిర్వహాకుల తీరు పై విమర్శలు.. ఏకపక్షం నిర్ణయాల వలన భక్తులు రామదాసు ధ్యాన మందిరం వైపు తొంగి చూడటం లేదనే విమర్శలు వినవస్తున్నాయి. తొలి రోజు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు...పట్టణం లో నగర సంకీర్తన చేశారు. చిన్నారులు వేషధారణ పదర్శనంతో ఆకర్షణగా నిలిచారు.పట్టణం లో నగర సంకీర్తన చేశారు. చిన్నారులు వేషధారణ ప్రదర్శనంలో ఆకర్షణ గా నిలిచారు. వివిధ సంఘాల వారు -భక్త రామదాసు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మందిరంలో గోమాత పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా కళాకారులు తప్ప ఆశించిన స్థాయి లో భక్తులు రాకపోవటంతో నిర్వహాకులు నిరాశ చెందారు. చివరకు మండల స్థాయి అధికారులు కూడ ఉత్సవాల వైపు తొంగి చూడకపోవటం విశేషం. తొలి రోజు వివిధ ప్రాంతాల కు చెందిన కళాకారులు సాంస్కృతిక ప్రదర్శన లు: నిర్వహించారు. మొత్తం మీద కళా ప్రదర్శనలతో మమ అనిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మి, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీప్రసాద్, పాలడుగు పూర్ణచందర్ ప్రసాద్, జెర్రిపోతుల అంజిని, నాగుబండి శ్రీనివాసరావు, దోసపాటి కల్పన, కొడిరెక్కల వినోద్, రేగూరి హనుమంతరావు, పసుపులేటి శ్రీలత, రాయపూడి రోహిత్, బచ్చలకూరి నాగరాజు, సామాల కోటేశ్వరరావు, కురాకుల ప్రమీలా, ఓరుగంటి నారాయణ రావు, యలమద్ది లెనిన్, కడియాల నరేష్, చిలకబత్తిని వీరబాబు, నల్లాని మల్లిఖార్జురావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతతో మర్యాదపూర్వకంగా కలిసిన కొవ్వూరి జగన్

**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్**

తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతతో భేటీ అయిన నిజాంబాద్ బాపూజీ వచనాలయం డైరెక్టర్ కొవ్వూరి జగన్ గుప్తా.



# జ్యోతి ప్రజ్వలన చేసి రామదాసు జయంతోత్సవాలను ప్రారంభిస్తున్న సర్పంచ్ శీల వెంకటలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు





- నగర సంకీర్తన చేస్తున్న భక్తులు స్థానిక ప్రజలు
- భక్త రామదాసు కాంస్య విగ్రహానికి అభిషేకం చేస్తున్న భక్తులు ప్రజలు
- రామదాసు కీర్తనలు ఆలపిస్తున్న సంగీత కళాకారులు
- భక్త రామదాసు జయంతోత్సవాలు ప్రారంభం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన స్థానిక సర్పంచ్ ఏఎంసి చైర్మన్
- అలరించిన రామదాసు కీర్తనలు
- నవరత్న కీర్తనల గోష్టి గానము

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో శ్రీరాముని అపర భక్తగ్రేసరడు భక్త రామదాసు జయంతోత్సవాలు శుక్రవారం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా కలెక్టర్ పాలన యంత్రాంగం, భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, స్థానిక శ్రీ భక్త రామదాస విద్వత్ కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ధ్యాన మందిరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత భక్త రామదాసు జయంతోత్సవాలను నేలకొండపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా వరంగల్ జిల్లా విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల విద్యార్థిని విద్యార్థులు, శ్రీమాన్ ఉమ్మడి లక్ష్మణాచార్యులు వారి బృందం, స్థానిక సంగీత అభిమానులు, భక్తులు, గ్రామస్తులు, హైదరాబాద్ శ్రీ రాధిక మ్యూజికల్ అండ్ డాన్స్ అకాడమీ వారిచే నిర్వహించిన నగర సంకీర్తన స్థానిక భక్తులను ప్రజలను ఆకర్షించాయి. అనంతరం శ్రీ భక్త రామదాసు కాంస్య విగ్రహానికి అభిషేకం చేశారు. ధ్యాన మందిరంలో శ్రీ సీతారామ చంద్ర స్వాముల వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సంగీత కళాకారుల చేత నవరత్న కీర్తనల గోష్టి గానం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శ్రీ సీతరామచంద్రస్వామి దేవస్థానం సూపరింటెండెంట్ వి అరుణ్ కుమార్, ఏఈఓ భవాని రామకృష్ణ, క్లర్కు వి సుబ్బారావు, వేద పండితులు డి నరసింహాచార్యులు, ఎస్పీ మదన్మోహన చార్యులు, స్థానిక అర్చకులు సావిత్రి రమేష్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సభ్యులు, భక్త రామదాసు విద్వత్ కళా పీఠం చైర్మన్ సాధు రాధాకృష్ణమూర్తి, గ్రామ పెద్దలు, భక్తులు, సంగీత కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

## అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో నూతన సర్వంచి పాలకవర్గం కి సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న జిల్లా చందుర్తి మండలం లోని అనంతపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్లలో నూతన సర్పంచ్ చిలుక బాబు పాలకవర్గం అంగన్వాడి టీచర్ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు మరియు ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సుప్రవైజర్ శంకరమ్మ ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుక బాబు ఉపసర్పంచ్ సలేంద్ర సుజాత అనిల్ వార్డు సభ్యులు స్వర్గం కిరణ్ ఐతం అంజయ్య కంబాల లక్ష్మి మొగ్గయ్య మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి కవిత కు అంగన్వాడి టీచర్ లత సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఇచట ఐకెపి సిఎ కల్పన ఆయా లస్మవ్వ మహిళలు పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 12వ వార్డులో ఎమ్మెల్యే మదన్ మోహన్ విస్తృత పర్యటన

**నీలాగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 12వ వార్డులో ఎమ్మెల్యే మదన్ మోహన్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.పర్యటనలో భాగంగా 12వ వార్డులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతతో పాటు పనులను వేగవంతం చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.
వార్డులో మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతున్నందుకు స్థానిక ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కృషిని ప్రశంసించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎల్లారెడ్డి పట్టణం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. బస్ స్టాండ్ అభివృద్ధి, మినీ ట్యాంక్ బండ్, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, మార్కెట్‌లో షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు పట్టణంలో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తోందని స్పష్టం చేశారు.అదేవిధంగా, సేవాలాల్ జగదంబ మాత ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయం తప్పకుండా ఉంటుందని హామీ ఇచ్చారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఎల్లారెడ్డి పట్టణ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని అన్నారు.వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని, ఎల్లారెడ్డి పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డి మున్సిపల్ 4వ వార్డు (దేవునిపల్లి)లో గ్రామస్తుల అభ్యర్థన మేరకు ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో విస్తృత పర్యటనలు మరియు సమావేశాల్లో పాల్గొన్నారు. అనంతరం దేవునిపల్లి గ్రామంలో నల్ల పోచమ్మ తల్లి ఆలయం సమీపంలో నిర్మించనున్న ఫంక్షన్ హాల్‌కు సంబంధించి రూ.10 లక్షల నిధుల ప్రొసీడింగ్ కాపీని గ్రామ ప్రజలకు అందజేశారు. నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో తీవ్రంగా వెనుకబడిందన్నారు. ఒక దశలో “ఎల్లారెడ్డి అంటే ఎక్కడి నియోజకవర్గం?” అని అపహాస్యం చేసే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం అసెంబ్లీ సాక్షిగా ఎల్లారెడ్డి సమస్యలపై తొలిసారి గళమెత్తి, అభివృద్ధికి అవసరమైన నిధులను మంత్రులతో పోరాడి తీసుకొస్తున్నానని తెలిపారు.గత పాలకుల హయాంలోని ఎల్లారెడ్డికి, ప్రస్తుతం ఉన్న ఎల్లారెడ్డికి ఎంతో వ్యత్యాసం ఉందని అన్నారు. ఇప్పుడు ఎల్లారెడ్డి పట్టణం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. బస్ స్టాండ్ అభివృద్ధి, మినీ ట్యాంక్ బండ్, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, మార్కెట్‌లో షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలల పునర్నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తోందని స్పష్టం చేశారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఎల్లారెడ్డి పట్టణ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని అన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని, ఎల్లారెడ్డి పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# వివిధ వార్డుల్లో తనిఖీ చేసిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

## - తక్షణమే పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు....

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త.**

కామారెడ్డి జిల్లా శుక్రవారం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, నిజాం సాగర్ సమీపం లో ఉన్న డ్రైనేజీ ను శుక్రవారం పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. జిల్లాకేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల వెలుపల ఉన్న డ్రైనేజీ వ్యవస్థను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. డ్రైనేజీ సమస్యల వల్ల పాఠశాల పరిసరాల్లో అసౌకర్యం ఏర్పడుతున్నట్లు గుర్తించిన కలెక్టర్, తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులతో డ్రైనేజీ పనుల స్థితిగతులను వెరిఫై చేయించి, అవసరమైన మరమ్మత్తులు చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశిం చారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పరిశుభ్రత పాటించాలని , పిచ్చి మొక్కలు తొలగించాలని, సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

ఈ తనిఖీలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి కామారెడ్డి జిల్లా గారి చే



జారీ చేయనైనది.

# వైభవంగా జరిగిన వసంతపంచమి పూజా కార్యక్రమం

## - బ్ర.శ్రీ గంగవరం విజయాంజనేయ శర్మ గురుదంపతుల ఆశీస్సులతో....

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త..**



ధార్మిక,ఆధ్యాత్మిక భక్తమహాశయులందరికి తెలియజేయునది ఏమనగా తెలంగాణ కాణిపాక వరసిద్ధి వినాయకుడిగా భక్తులందరిచేత కొలువబడుతున్న మన కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ (శివపురము)లో గల శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రములో కొలువుదీరిన అమ్మలగన్నమాయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ శ్రీ మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతి స్వరూపిణీ అయిన శ్రీ భవానీ (భువనేశ్వరి) అమ్మవారు ఈరోజు వసంత పంచమి శుక్రవార పర్వకాలములో ఫలపంచామృతాభిషేకానంతరము హంసవాహనముపై వీణాపాణి గాజ్ఞానసరస్వతీ స్వరూపముగాఅలంకృతురాలై భక్తకోటిని అనుగ్రహిస్తున్న జగన్మాతను దర్శించి అనుగ్రహాశీస్సులు పొందగలరు. శుభంయజ్ఞం సంపత్కుమార శర్మ(ప్రధానార్చకులు)ఆలయ కమిటిసుతారి అంజయ్య (అధ్యక్షులు) బొంబోతుల రవీందర్ గౌడ్ (ప్రధాన కార్యదర్శి)బెల్దె విశ్వనాథం (కోశాధికారి)మరియు కార్యవర్గ సభ్యులు..శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రము,పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ (శివపురము),కామారెడ్డి (జిల్లా & మం),తెలంగాణ.

# సిరికొండ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం నిర్వహించిన ఐసిడిఎస్ సిబ్బంది

## - కథలాపూర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది బేగం ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నియోజకవర్గం పరిధి కథలాపూర్ మండలం లో సిరికొండ అంగన్వాడీ కేంద్రాలలో వసంత పంచమి వేడుకలు నిర్వహించడం జరిగింది దీని లో భాగంగా కథలపూర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది బేగం ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తల్లులు అంగన్వాడి టీచర్ ప్రతిభ సునంద సౌమలత సువర్ణ ఆయాలు తల్లులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.





# మార్కండేయనగర్ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం నిర్వహించిన ఐసిడిఎస్ సిబ్బంది

## - జగిత్యాల బస్టాండ్ ఏరియా సెంటర్ అనుపురంఅంగన్వాడీ సెంటర్ లలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మార్కండేయనగర్ జగిత్యాల బస్టాండ్ ఏరియా సెంటర్ అంగన్వాడీ కేంద్రాలలో వసంత పంచమి వేడుకలు నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగ ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తల్లులు అంగన్వాడి టీచర్లు కే జ్యోతి శోభారాణి అనుపురం టీచర్లు విమల ఉజ్వల ఆయాలు తల్లులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్కే గ్రూప్ ఆఫ్ కళాశాలలో ఓటర్స్ డే ప్రతిజ్ఞ

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

ప్రభుత్వ ఆదేశానుసారం నేడు స్థానిక ఆర్కే, ఎస్ఆర్కే, విఆర్కే కళాశాలల్లో ఓటర్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో చీరా యూనిట్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలకి ఎమ్మార్వో జనార్దన్. ఎస్సై రంజిత్ , ఆర్కే గ్రూప్ సి ఈ ఓ డా॥ జైపాల్ రెడ్డి హాజరై విద్యార్థులకు ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులచే ఓటర్స్ డే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి విద్యార్థి ఓటర్ గా నమోదు చేసుకొని, ఓటు వేయాలని అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యత గురించితెలియపరచాలని, నిజాయితీపరులకు ఓటు వేసి దేశభక్తి చాటాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జనార్దన్ గారు, ఎస్సై రంజిత్ గారు, ఆర్కే సీఈవో డా. జైపాల్ రెడ్డి గారు, ప్రిన్సిపల్స్ దత్తాత్రి, నవీన్, గోవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,గంగాధర్, శంకర్ , తిరుపతిరెడ్డి, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు లింగం, మురళి, రాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# లింగంపేట గ్రామంలో అంగన్వాడి సెంటర్లలో అక్షరాభ్యాసం

## - అంగన్వాడి టీచర్లు ఆధ్వర్యంలో నూతన సర్పంచికి సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నియోజకవర్గం పరిధిలో జగిత్యాల జిల్లా భీమారం మండలం లోని ఈదుల లింగంపేట గ్రామంలో అంగన్వాడి సెంటర్లలో నూతన సర్పంచ్ వేముల సుప్రియ హరీష్ అంగన్వాడి టీచర్లు పద్మ రాధ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు మరియు ఐసిడిఎస్ సీడీపీఓ సుప్రవైజర్ సైనీ ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేముల సుప్రియ హరీష్ అంగన్వాడి టీచర్లు పద్మ రాధ ఆయాలు పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ కమిషనర్

## - బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ సంపత్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ కమిషనర్గా ఇటీవల బదిలీ పై వచ్చిన కే. సంపత్ కుమార్ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు అంతకు ముందు వేములవాడ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టి మున్సిపల్ సిబ్బంది అధికారులు తదితరులు లతో పరిచయం చేసుకోని శుభాకాంక్షలు తెలిపారు.






# చల్మెడ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన 26వ వార్డు నాయకులు చందనం శ్రీనివాస్ వార్డు యువకులు

## - నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీనరసింహారావు

## - 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా మామిండ్ల జమున కనకరాజు మద్దతు తెలిపిన చందనం శ్రీనివాస్

## - సినియర్ నాయకులు ఇన్నాడి సత్యనారాయణ రెడ్డి, చీటి రాధకిషన్ రావు ఆధ్వర్యంలో సుమారు 30మంది యువకులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో గతంలో లాగా మున్సిపల్ లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమాని అన్నారు పట్టణ ప్రజలంతా బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలనీ కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ప్రజలకు చేసింది ఏమీలేదని విమర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు,మాజి కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్,గోలి మహేష్,సిరిగిరి చందు,ఆంజత్ పాషా, ప్రేమ్ చారీ,బోల్గం దేవరాజు, పెద్ది రాజు ఉన్నారు బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు పబ్బ శ్రీకాంత్ గంగరాజు యాదవ్,బయాన భరత్,దిలిప్ యాదవ్,రోహన్,శశీ,క్రిష్ణ,సాయి వరుణ్,రాకేష్,రాజేష్,ఆరుణ్ సురేష్, నాగిశెట్టి,నారాయణ,దేవరాజు,రాజయ్య,తదితరులు ఉన్నారు.



## స్వర్ణ భారతి హై స్కూల్ లో వసంత పంచమి

**కొవ్వు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామంలో గల స్వర్ణభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు వసంత పంచమి సందర్భంగా సరస్వతి పూజ మరియు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమమును స్కూల్ డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణరాజు మరియు ప్రిన్సిపల్ మేడం పద్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వయంగా పూజా కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన తల్లిదండ్రులు వారి చిన్నారులతో సరస్వతీదేవి పూజ లో పాల్గొని అక్షరాభ్యాసం చేయించుకున్నారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం లో పాల్గొన్న చిన్నారులకు యాజమాన్యం ఉచితంగా పలక, బలపం, పుస్తకం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి ఎంఈఓ నెహ్రూ జి సరస్వతీ పూజలో పాల్గొని వారి మనవడు చెరుకూరి గౌతమ్ కృష్ణ చే అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు అందరికీ స్కూలు డైరెక్టర్ రామకృష్ణ రాజు ధన్యవాదములు తెలియజేశారు.



## లోకేష్ పుట్టినరోజు సందర్భంగా విలియమ్స్ ఆధ్వర్యంలో పోలీస్ లకు యూనిఫామ్ అందజేత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి రాష్ట్ర ఐటీ,విద్యా శాఖా మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భం గా తాళ్లపూడి మండలం పోచవరం గ్రామానికి చెందిన ఎఫ్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బిషప్ విలియమ్స్, తాళ్లపూడి మండల పోలీస్ ఉద్యోగులకు యూనిఫామ్ లను అందచేశారు. మలకపల్లి లో జరిగిన కార్యక్రమం లో టీడీపీ ప్రముఖులు మధ్య ఈ పంపిణీ చేపట్టారు. విలియమ్స్ మాట్లాడుతూ నారా లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నారా లోకేష్ రాష్ట్రంలో ఐటీ విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొచ్చారని లోకేష్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం సీనియర్ నాయకులు పెండ్యాల అచ్చిబాబు దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి రామకృష్ణ, బిషప్. గెడ్డం విలియమ్స్ తో పాటు, గెడ్డం మధుబాబు, రాహుల్ భారీ సంఖ్యలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ట్రైనీ ఐ సి ఆర్ సి లకు శిక్షణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామంలో ట్రైనీ ఐ.సి ఆర్.పి ల శిక్షణ లో భాగంగా నాల్గవ రోజు బీష్మంభ పొలం లో ఎనీ టైం మోడల్ అనే కార్యక్రమాన్ని చూపించడం జరిగింది. ఆ క్షేత్రం లో కూరగాయలు ఆకు కూరలు పండించే విధానం ను చూపించి వివరించడం జరిగింది. ఈ కేత్రం లో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు బీజామృతం తయారీ, జీవామృతం తయారీ, ఆర్గానిక్ పోటాష్, బయోచర్ మరియు అగ్నస్త్రం తయారు చేయు విధానాలను వివరించడం జరిగింది. మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ మాట్లాడుతు అందరూ ప్రకృతి వ్యవసాయం విరివిగా చేయాలనీ చెప్పడం జరిగింది ఈ ట్రైనింగ్ లో జె.పి.ఈ. వరలక్ష్మి, రామకృష్ణ, హరీష, బీష్మంభ, మహారాణి మరియు ట్రైనీ ఐ.సి.ఆర్.పి లు పాల్గొన్నారు.



## సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా

### లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు

### లీకులను ఎవ్వరూ నమ్మకండన్న కెటిఆర్

**హైదరాబాద్,జనవరి23 నీలగిరి వార్త**

లీకులను ఎవరూ నమ్మొద్దు.. ఇది లీకు వీరుల ప్రభుత్వమని కెటిఆర్ ఎద్దేవా చేశారు. లీకులపై ఆధారపడి ప్రభుత్వం నడిపిస్తున్నారని సెటైర్లు గుప్పించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును సిట్ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. ఈ కేసులో కేటీఆర్‌ను అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. కేటీఆర్‌ను సుమారుగా 7 గంటలకు పైగా ప్రశ్నించారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్న తర్వాత మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. లీకులతో తమకు సంబంధం లేదని అధికారులు చెబుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ప్రస్తావించారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు





**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మలకపల్లి గ్రామంలోఘనంగా నిర్వహించారు. దిసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బా రాయ చౌదరి ఆధ్వర్యంలో విలేజ్ డెవల ప్మెంట్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో ఎన్టీఆర్ టెస్ట్ ఆధ్వర్యంలో మలకపల్లి లో ఎం. వి. డి టి కళ్యాణ మండపంలో ఉచితమెగా మెడికల్ క్యాంప్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలశిబిరాన్ని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సీనియర్ తెలుగుదేశం నాయకులు పెండ్యాల అచ్చిబాబు హాజరై మెడికల్ శిబిరాన్ని ప్రారంభించారు. ప్రజల అభివృద్ధి పైనే కాకుండా వారి ఆరోగ్య పరిస్థితులపై కూడా ఎన్డీయే కూటమి నాయకుల దృష్టి సారిస్తున్న ఫలితమే మలకపల్లి లో ఎం.వి.డి.టి ద్వారా చేపట్టే ఉచిత మెగా వైద్య శిబిరాలు నిదర్శనమని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు అన్నారు. సీనియర్ తెలుగుదేశం నాయకులు పెండ్యాల అచ్చిబాబు మాట్లా డుతూ టీడీపీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర ఐ.టి. మరియు విద్యా శాఖా మంత్రి, టీడీపీకి భవిష్యత్ నాయకులు లోకేష్ బాబు జన్మదినోత్సవం సందర్భంగా ఎన్టీ ఆర్ ట్రస్ట్ ద్వారా కాన్సర్ వ్యాధిని గుర్తించే స్కానింగ్ పరీక్షలు నిర్వహించే ప్రత్యేక వాహనాన్ని శిబిరానికి రప్పించటం గర్విం చదగ్గ విషయం అన్నారు. అనంతరం శాసనసభ్యులు టిడిపి నాయకులతో కలిసిజరిగిన పుట్టిన రొజు కేకును కట్ చేసి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ ఉచిత మెగాక్యాం పులో ప్రజలకు 18 రకాల వైద్య సేవలను అందించారు. ఉచిత టెస్టు మందులు పంపిణీ చేశారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో రక్తదానం చేశారు. మలకపల్లి గ్రామంలో స్థానిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు ప్యాడ్స్ పంపిణీ చేశారు. లోకేష్ జన్మదినోత్సవం సందర్భన్గా నియో జక వర్గం లో అనేక సేవ కార్యక్రమాలు చేపట్టారు. మండలం లోని అన్ని గ్రామల నుండి వేలాది మంది ప్రజలు వచ్చి ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించు కున్నారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామ కృష్ణ, ఆళ్ల హరిబాబు సురపనేని చిన్ని మదిపట్ల సురేష్, డాక్టర్ బిషప్ విలియమ్స్ , రంగారావు, తాళ్లపూడి కి చెందిన నాయకులు సిద్దా దుర్గారావు, మాజీ ఎంపిటిసి రేకపల్లి ముత్యాలరావు, పలుగ్రామల నుండి నాయకులు నామన పరమేశ్వరరావు, చెన్నా సత్యనారాయణ కోటారు వెంకట్రావు, కాకర్ల సత్యేంద్ర, నాయుడు హనుమంతరావు, నాగు, కోడి శంకరం, మద్దిపాటి ప్రకాశం, మద్భుకురి శ్రీను, సర్పంచ్ రాజేశ్వరి, ఉప సర్పంచ్ రామారావు, అన్నామరెడ్డి సత్తిబాబు, సోమ శేఖర్, రమణ, రాంబాబు, తిగిరిపల్లి గోపి, కనకరత్నం, కాకర్ల శ్రీను, నామన బూరయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైంట్ యుజిన్ స్కూల్ స్కూల్లో సుభాష్ చంద్రబోస్ జయంతి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి భారత్ దేశ స్వాతంత్రం సాధించటం లో ప్రముఖులైన వారిలోనొకరైన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి ని మండల కేంద్రమైన తాళ్లపూడి లోని సైంట్ యుజిన్ స్కూల్ నందు ఫాదర్ జాన్ బిట్రో అద్వర్యం లో నిర్వహించారు. ఫాదర్ ఆరోన్ మాట్లాడుతూ నేతాజీ బ్రిటిష్ ప్రభుత్వానికి గడగడ. లాడించారని, నేతాజీ స్వాతంత్రం గురించి ఇచ్చిన పిలుపు, డిమాండ్ల ఫ్ల కార్డులను ప్రదర్శించారు. ఆయన స్ఫూర్తి తో ఆజాద్ హింద్ ఫౌజ్ అనే దళాన్ని ఏర్పాటు చేసిన ధైర్యమున్న వ్యక్తి అని అన్నారు. కార్యక్రమం లో బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా మంత్రినారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం దొమ్మేరు టిడిపి నాయకులు కార్యకర్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొవ్వూరు మండలందొమ్మేరు గ్రామంలోని బస్టాండ్ వద్ద గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఐటి విద్యా శాఖలో అనేక మార్పులు తీసుకొచ్చారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంత్రి లోకేష్ రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలియజేశారు. లోకేష్ ఆయురారోగ్యాలతో ఉండాలని నాయకుల కార్యకర్తలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## ప్రైమ్ 9 టీవీ క్యాలెండర్‌ను ప్రారంభించిన గుంటక సుబ్బారెడ్డి

**మార్కాపురం జిల్లా జనవరి 23 నీలగిరి వార్తా**

మార్కాపురం పట్టణంలోని స్థానిక రీడింగ్ రూంలో ప్రైమ్ 9 టీవీ క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని మార్కాపురం ప్రైమ్ 9 టీవీ జర్నలిస్ట్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, మార్కాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ కలిసి క్యాలెండర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రైమ్ 9 టీవీ ప్రజలకు నిత్యం నిజాయితీ గల వార్తలను అందిస్తూ విశ్వసనీయతను సంపాదించుకుందని ప్రశంసించారు. మీడియా సమాజానికి అద్దంలా ఉండాలని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మొగులూరు మల్లికార్జున, ముసలారెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, రీడింగ్ రూమ్ సభ్యులు యం.ఎన్.రెడ్డి, అన్వర్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లులపై బీసీ నేతలు పొన్నం ప్రభాకర్ గౌడ్, మహేష్ కుమార్ గౌడ్ లు అఖిలపక్షంతో కేంద్రంపై ఒత్తిడి చేయాలి!

- బిల్లుల ఆమోదంకై పార్లమెంటును స్తంభింప జేయండి
- బీసీ వర్గాలతో, మేధావులతో, సామాజికవేత్తలతో ఢిల్లీని దిగ్బంధం చెయ్యండి -పొలాస నరేందర్ ఇంచార్జ్ బీసీ సాధికారిత సంఘము ఉత్తర తెలంగాణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం మూడు చట్టాలను తేవడం జరిగిందని ఇక బీసీ బిల్లుల అమల్లో తేల్చాల్సింది గవర్నర్, రాష్ట్రపతి, కేంద్రమేనని బీసీ నేత మహేష్ కుమార్ గౌడ్ గురువారం హైదరాబాద్ లో జరిగిన ఒక సమావేశంలో ప్రకటించడం జరిగిందని, కేంద్రంలో పెండింగ్లో నున్న బీసీ బిల్లుల అమలుకు బీసీ నేతలు పొన్నం ప్రభాకర్ గౌడ్, మహేష్ కుమార్ గౌడ్ లు అఖిలపక్షంతో కేంద్రంపై ఒత్తిడి పెంచాలని బీసీ బిల్లుల ఆమోదంకై పార్లమెంటును స్తంభింప చేయాలని,అవసరమైతే ఢిల్లీని దిగ్బంధించాలని, అందుకు బీసీ వర్గాలు,మేధావులు, సామాజికవేత్తలు, కవులు,కళాకారులు,రచయితలు మీ వెంట ఉంటారని,బీసీ నేతలు పొన్నం ప్రభాకర్ గౌడ్ , మహేష్ కుమార్ గౌడ్ లు ముందుండి ఉద్యమాన్ని,బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమలుకు ఉద్యమం ఉధృతం చేయాలని,ఉప్పెనలాగ బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడేలాగ కృషిచేయాలని పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా, రాజ్యాంగ బద్దంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలను నిర్వహిస్తామని పలు మార్లు పదే పదే ప్రకటించి,సర్పంచ్ ఎన్నికలు జరుపడం,మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు చేయడాన్ని పొలాస నరేందర్ తీవ్రంగా ఖండించారు.కేంద్రంతో రాజకీయపోరాటం, కోర్టులతో న్యాయ పోరాటం చేసి చట్టబద్ధ రిజర్వేషన్లను సాధించాలని నరేందర్ అన్నారు.

## చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ

### ఆధారాలు, రికార్డుల ఆధారంగా కెటిఆర్ విచారణ

### సిట్ చీఫ్ సజ్జన్నార్ వెల్లడి

**హైదరాబాద్,జనవరి23 నీలగిరి వార్త**

మాజీ మంత్రి కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు శుక్రవారం హాజరైన అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ స్పందించారు. ఆధారాలు, రికార్డులు ముందుంచి కేటీఆర్‌ను విచారణ జరిపామని స్పష్టం చేశారు. సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని చెప్పామని తెలిపారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని చెప్పామని ప్రస్తావించారు. కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించామని సజ్జనార్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేవలం భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే జరిగిందని వివరించారు. ఇందులో ఎలాంటి చట్టవ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు, వ్యక్తులు నిరాధారమైన, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. దర్యాప్తు సంస్థకు ఇలాంటి తప్పుడు కథనాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ దర్యాప్తు పూర్తిగా చట్టప్రకారం, నిష్పక్షపాతంగా, వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతోందనిపేర్కొన్నారు. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, ప్రముఖులతో సహా వేలాది మంది పౌరుల ఫోన్లను అనధికారికంగా, చట్టవిరుద్ధంగా ఇంటర్‌సెప్షన్ (ట్యాపింగ్), నిఘా పెట్టారనే ఆరోపణలపై తాము విచారణ చేస్తున్నామని సజ్జనార్ స్పష్టం చేశారు.




# ఓ క్రైమ్ థ్రిల్లర్ మూవీ చీకటిలో

థియేటర్‌లో వరుస సినిమాలు అలరిస్తున్నా.. కొన్ని చిత్రాలు ఇప్పటికీ నేరుగా ఓటీటీ వేదికల్లో విడుదలవుతూ ఆసక్తిని పెంచుతున్నాయి. శోభిత ధూళిపాళ్ల కీలక పాత్రలో రూపొందిన తాజా చిత్రం 'చీకటిలో..'. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా నేరుగా విడుదలైంది. నెల్లూరు సంధ్య (శోభిత ధూళిపాళ్ల) ఓ వార్తా ఛానల్‌లో యాంకర్. క్రైమ్ కథనాలను ప్రేక్షకులకు ప్రజెంట్ చేస్తూ ఉంటుంది. టీఆర్పీల కోసం కాకుండా వాస్తవాలను వెల్లడించాలన్నది ఆమె అభిమతం. అందుకు విరుద్ధంగా ఛానల్ వ్యవహరిస్తుండటం తో స్నేహితురాలు బాబీతో(అదితి) కలిసి సొంతంగా పాడ్‌కాస్ట్ ఛానల్ పెట్టాలని నిర్ణయించుకుంటుంది. అదే సమయంలో అమర్‌తో (విశ్వదేవ్ రాచకొండ) ప్రేమలో ఉంటుంది. ఇరు కుటుంబాలు పెళ్లి అంగీకరించిన ఆనందంలో ఉండగా.. బాబీ, అతని బాయ్ ఫ్రెండ్ దారుణంగా హత్యకు గురవుతారు. బాబీని అత్యాచారం చేసి చంపేస్తారు. ఆ హత్య చేసింది వాచ్‌మెన్ అని సంధ్య గుర్తించడంతో కేసు క్లోజ్ అయిపోతుంది. అప్పుడే సంధ్యకు గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ వస్తుంది. తనని పట్టుకోలేక, ఓ అమాయకుడిని బలి పశువును చేశారంటూ అసలు హంతకుడు సంధ్యకు చెబుతాడు. దీంతో పోలీస్ ఆఫీసర్ రాజీవ్ (చైతన్య)తో కలిసి సంధ్య ఇన్వెస్టిగేషన్ మొదలు పెడుతుంది. అలా మొదలైన ఆమె ఇన్వెస్టిగేషన్ ప్రయాణం ఎన్ని మలుపులు తీసుకుంది? పాతికేళ్ల కిందట గోదావరి జిల్లాల్లో జరిగిన హత్యలతో ఈ హత్యకు ఉన్న సంబంధం ఏంటి? వీటి వెనుక ఎవరు ఉన్నారన్నది అసలు కథ. క్రైమ్ మిస్టరీ థ్రిల్లర్లు తెలుగు ప్రేక్షకులకు కొత్తేమీ కాదు. వాటిని ఎంత ఆసక్తికరంగా, ఉత్కంఠతో చూపించామన్న దానిపైనే సినిమా విజయం ఆధారపడి ఉంటుంది. 'చీకటిలో' మూవీ కోసం దర్శకుడు శరణ్ కొప్పిశెట్టి ఎంచుకున్న కథా వస్తువుకు పాడ్ కాస్ట్ అనే పాయింట్ జోడించి చెప్పడం కొత్తగా ఉంది. అలాగే చివరి వరకూ హంతకుడు ఎవరో తెలియకుండా సన్నివేశాలను రాసుకున్న తీరూ అలరిస్తుంది. అయితే, కథలో ఉన్న కీలక పాయింట్‌ను బలంగా ప్రజెంట్ చేయలేకపోయారు. పాతికేళ్ల కిందటి హత్యాచార ఘటనతో కథను మొదలు పెట్టిన దర్శకుడు.. ఓ క్రైమ్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుడు చూడబోతున్నాడనే హింట్ ఇచ్చేశాడు. టీవీ యాంకర్ నెల్లూరు సంధ్య నేపథ్యం, కుటుంబం, అమర్‌తో ప్రేమ ఇలా ఆమె ప్రపంచాన్ని పరిచయం చేస్తూ కాస్త నెమ్మదిగా కథలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. ఎప్పుడైతే సంధ్య స్నేహితురాలు బాబీ హత్య జరుగుతుందో.. అప్పుడే అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో పోలీస్ ఆఫీసర్ రాజీవ్‌తో కలిసి సంధ్య సాగించే ఇన్వెస్టిగేషన్ నెమ్మదిగా సాగుతుంది. ఇదే తరహాలో మరో జంట హత్యకు గురవడంతో కథ, కథనాలు ఆసక్తికరంగా మారతాయి. స్పెషల్ ఆఫీసర్ ఆనందిని (ఇషా చావ్లా) రంగ ప్రవేశంతో కథలో వేగం పెరుగుతుందని అనుకుంటే.. కొత్తదనమేమీ ఉండదు. సంధ్య ఇన్వెస్టిగేషన్ చేస్తుంటే, ఉన్నతాధికారులు సైతం ఆమెను ఫాలో అవ్వడం ఏమంత ఆసక్తికరంగా అనిపించదు. పైగా పోలీసులు పెట్టిన హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి 'మరో హత్య చేసే లోపు నన్ను పట్టుకోండి' అంటూ హంతకుడే సవాల్ విసరడం కాస్త హాస్యాస్పదంగా ఉంటుంది. ఆ హత్యల వెనుక కారణం అంత బలమైనదిగా అనిపించదు. నెల్లూరు సంధ్య పాత్రలో శోభిత ధూళిపాళ్ల న్యాయం చేశారు. చైతన్య, ఇషా చావ్లా, సురేశ్, రవీంద్ర విజయ్, శ్రీనివాస్ వడ్లమాని తమ పాత్రల్లో ఒదిగిపోయారు. సాంకేతికంగా సినిమా బాగుంది. నిడివి కూడా తక్కువే. కథనం నెమ్మదిగా సాగినా.. కథను చివరి వరకూ ఆసక్తికరంగా చూపించడంలో శరణ్ కొప్పిశెట్టి విజయం సాధించారు.




# పోటాపోటీగా మళయాళం హీరోల దూకుడు

### పాదయాత్ర మూవీని ప్రారంభించిన ముమ్ముట్టి

### ఎల్ 366 వర్కింగ్ టైటిల్ మూవీలో మోహన్ లాల్

మలయాళ హీరోలు మమ్ముట్టి, మోహన్‌లాల్ వయసుకు తగ్గ పాత్రల్లో వైవిధ్యం ప్రదర్శిస్తూ.. అవకాశాల విషయంలో తగ్గేదే లే అనిపిస్తున్నారు. గత డిసెంబరు ఆఖరిలో వేర్వేరు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన వీరు.. అప్పుడే కొత్త సినిమాలు షురూ చేశారు. ఈ అగ్ర నటుల చిత్రాల షూటింగ్స్ శుక్రవారం ప్రారంభమవడం, పైగా అవి క్రేజీ కాంబినేషన్లతో రూపొందుతుండటం విశేషం.మమ్ముట్టి ప్రధాన పాత్రలో 'పాదయాత్ర' సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. సీనియర్ డైరెక్టర్ అడూర్ గోపాలకృష్ణన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇదే కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'అనంతరం', 'మథిలుకళ్', 'విధేయన్' సినిమాలు మలయాళ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాదు అవార్డులు అందుకున్నాయి. బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ యాక్టర్, బెస్ట్ ఆడియోగ్రఫీ, బెస్ట్ రీజనల్ ఫిల్మ్ (మలయాళం) విభాగంలో 'మథిలుకళ్'కు జాతీయ పురస్కారాలు దక్కాయి. బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ ఇన్ మలయాళం, బెస్ట్ యాక్టర్ కేటగిరీల్లో 'విధేయన్'ను నేషనల్ అవార్డులు వరించాయి. మూడు దశాబ్దాల తర్వాత మళ్లీ ఈ కాంబో రిపీట్ కావడంతో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే తెలుగులో 'యాత్ర', 'యాత్ర 2'లో మమ్ముట్టి నటించిన సంగతి తెలిసిందే. మరి, పాదయాత్రకు వాటితో సంబంధం ఉందా? కొత్త కథాంశమా?.. తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. గతేడాది..'డామినిక్ అండ్ ది లేడీస్ పర్స్', 'బజూక', 'కలాంకావల్' తో మమ్ముట్టి ప్రేక్షకులను పలకరించారు. డిసెంబరు 5న థియేటర్లలో విడుదలైన 'కలాంకావల్' ప్రస్తుతం ఓటీటీ 'సోనీలివ్' వేదికగా ఆడియన్స్‌ను థ్రిల్ చేస్తోంది. మోహన్‌లాల్– తరుణ్‌మూర్తి కాంబినేషన్‌లో గతేడాది వచ్చిన 'తుడరుమ్' బి÷–గగెస్ట్ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. అత్యధిక వసూలు చేసిన మూడో మలయాళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇదే కాంబినేషన్‌లో రూపొందుతున్న లేటెస్ట్ మూవీ వర్కింగ్ టైటిల్: ఎల్366 షూటింగ్‌లో మోహన్‌లాల్ పాల్గొన్నారు. సంబంధిత ఫొటోలను మోహన్‌లాల్ షేర్ చేశారు (ఒ366). 2025లో 'తుడరుమ్'తోపాటు 'ఎల్2: ఎంపురాన్', 'కన్నప్ప' (అతిథి పాత్ర), 'హృదయపూర్వం', 'వృషభ'లో కనిపించిన మోహన్‌లాల్.. 'దృశ్యం 3', 'పేట్రియాట్'లో నటిస్తున్నారు.




# శశిరేఖ ఫుల్ వీడియో సాంగ్ విడుదల

సంక్రాంతికి విడుదలై, ప్రేక్షకులకు వినోదం పంచిన చిత్రాల్లో 'మన శంకరవరప్రసాద్ గారు' ఒకటి. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ మూవీ ఇప్పటికే రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ విజయోత్సాహంలో భాగంగా చిత్ర బృందం.. 'శశిరేఖ' ఫుల్ వీడియో సాంగ్ ను శుక్రవారం విడుదల చేసింది. అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటకు భీమ్స్ సంగీతం అందించారు. మధుప్రియతో కలిసి పాట కూడా పాడారు.

## మార్చికి మారిన స్వయంభు మూవీ

కార్తికేయ2తో పాన్ ఇండియా హీరోగా మారిపోయాడు నిఖిల్. కానీ ఆ తర్వాత వేసిన రాంగ్ స్టెప్స్ వల్ల ఇమేజ్ డ్యామేజ్ చేశాయి. 18 పేజెస్ పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా పైసల్ రాలేదు. ఇక స్పై, అప్పుడో ఎప్పుడో ఇప్పుడో భారీ డిజాస్టర్స్‌గా నిలవడంతో స్లో అండ్ స్టడీగా మూవీస్ చేస్తున్నాడు. నెక్స్ట్ పీరియాడిక్ వార్ డ్రామా స్వయంభుతో గట్టిగా కొట్టాలని ప్రయత్నిస్తున్నాడు. ఈ సినిమా కోసం గెటప్స్ ఛేంజ్ చేయడమే కాదు దాదాపు రెండేళ్లు ఈ సినిమాకే కమిటయాడు. స్వయంభు 170 రోజుల భారీ షెడ్యూల్ షూట్ కంప్లీట్ చేసుకుని ఈ మధ్యే గుమ్మడికాయ కొట్టేసింది టీం. ఈఏడాది ఫిబ్రవరి13న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు ఎనౌన్స్ చేశారు. సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్స్. అయితే ఈ సినిమా రిలీజ్ కావడానికి సమయం దగ్గర పడుతున్నా టీం ప్రమోషన్స్ స్టార్ట్ చేయలేదు. జస్ట్ షూట్ కంప్లీటైన వీడియో తప్ప మరో అప్డేట్ లేదు. సంక్రాంతికి పోస్టర్స్ వేసినప్పటికీ.. రిలీజ్ డేట్ మాయం అయ్యింది. స్వయంభును అత్యంత భారీ బ్జడెట్ చిత్రంగా నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్. ఫిబ్రవరిలో స్వయంభు పోస్ట్ పోన్ అవడం పక్క. అయితే నెక్స్ట్ ఏ డేట్ కు వస్తాడనే దానిపై రాకరకలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుతున్న సమాచారం ప్రకారం మార్చి 23 లేదా ఏప్రిల్ 30న రిలీజ్ చేసే ఛాన్స్ ఉందని సమాచారం. అటు నిఖిల్ కూడా ఈ సినిమాపై ఎంతో నమ్మకంపెట్టుకున్నాడు. స్వయంభు కోసం చాలా కష్టపడి గుర్రపు స్వారీలు, కత్తి యుద్దలు వంటివి నేర్చుకున్నాడు.






# సునీతా విలియమ్స్‌ను కలిసిన ప్రకాశ్ రాజ్

కేరళలోని కోజికోడ్‌లో జరుగుతున్న సాహిత్య ఉత్సవం (ఒక అపురూప ఘట్టానికి వేదికైంది. భారత సంతతికి చెందిన ప్రముఖ వ్యోమగామి సునీతా విలియమ్స్‌ను దిగ్గజ నటుడు ప్రకాశ్ రాజ్ ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా కలుసుకున్నాడు. ప్రస్తుతం కేరళలో లిటరేచర్ ఫెస్టివల్ జరుగుతుండగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చింది సునీత విలియమ్స్. అయితే ఇటీవలే నాసా నుంచి పదవీ విరమణ పొంది భారత పర్యటనకు వచ్చిన సునీతా విలియమ్స్‌తో గడిపిన క్షణాలను ప్రకాశ్ రాజ్ తన సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ జనరేషన్ అత్యంత ధైర్యవంతురాలైన మహిళను కలవడం తనకు దక్కిన గొప్ప గౌరవమని, ఈ జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయని ప్రకాశ్‌రాజ్ ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా రాసుకొచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.